



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు







సంపుటి : 1 సంచిక : 221 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : ఒంగోలు గురువారం 16 ఏప్రిల్ 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE :221 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : ONGOLE THU 16 APRIL 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Ongole,Visakhapatnam,Kakinada,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur



# మత్స్యకారులకు సీఎం చంద్రబాబు ద్రోహం

- కళ్లు మూసి తెరిచేలోగా మళ్లీ మన ప్రభుత్వమన్న జగన్
- కూటమి పాలనలో మత్స్యకారుల పొట్ట కొడుతున్నారని విమర్శ
- జువ్వలదిన్నె నుంచి మత్స్యకారులను తరిమేసే కుట్ర జరుగుతోందని ఆరోపణ
- తమ హయాంలో రూ.26 వేల కోట్లతో పోర్టులు, హార్బర్లు నిర్మించామని వెల్లడి
- అధికారంలోకి రాగానే మత్స్యకారుల హక్కులు కాపాడతామని హామీ



పెన్ పవర్ డెస్క్:మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ ఏపీలోని కూటమి ప్రభుత్వంపై, సీఎం చంద్రబాబుపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో ప్రస్తుతం పాలన అన్యాయంగా సాగుతోందని, దేవుడు అన్నీ చూస్తున్నాడని వ్యాఖ్యానించారు. కళ్లు మూసుకుని తెరిచేలోపు మళ్లీ మన ప్రభుత్వం వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.నెల్లూరు జిల్లా పర్యటనలో భాగం గా ఆయన జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌ను పరిశీలిం చారు. ఈ సందర్భంగా స్థానిక మత్స్యకారులతో ముఖాముఖి నిర్వహించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తమ ప్రభుత్వ హయాంలో మత్స్యకారుల సంక్షేమానికి పెద్దపీట వేశామని జగన్ గుర్తుచేశారు. రాష్ట్రంలో రూ.26 వేల కోట్లతో నాలుగు కొత్త పోర్టులు, 10 ఫిషింగ్ హార్బర్లు, ఆరు ఫిష్ ల్యాండింగ్ సెంటర్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. మచిలీపట్నం, మూలపేట పోర్టుల పనులు 35 శాతం పూర్తి చేశామని, రామాయపట్నం పోర్టు పనులు దాదాపు పూర్తయ్యాయని వివరించారు. 2024 మార్చి 12న తాము జువ్వలదిన్నె హార్బర్‌ను వర్చువల్‌గా ప్రారంభించామని, కానీ నేటికీ దానిని మత్స్యకారులకు ఎందుకు అప్పగించలేదని కూటమి ప్రభుత్వాన్ని జగన్

మిగతా 2లో



## ఇరాన్‌కు ఇక ఆయుధాలు పంపబోమని చైనా చెప్పింది

- తమ మాట విని చైనా వెనక్కి తగ్గిందన్న ట్రంప్
- హర్మూజ్ ను ఇక మూసి ఉంచడం జరగదని ఉద్ఘాటన
- హర్మూజ్ ను తెరిచే ప్రయత్నాలపై చైనా సంతోషంగా ఉందని వెల్లడి
- చర్చలు యుద్ధం కన్నా మంచివని వ్యాఖ్యలు

పెన్ పవర్ డెస్క్:ఇకపై ఇరాన్‌కు ఎలాంటి ఆయుధాలు పంపబో మని చైనా అంగీకరించిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బుధవారం కీలక ప్రకటన

మిగతా 2లో



## క్రీడా దిగ్గజాలతో నారా లోకేశ్ ముఖాముఖి...

### సూచనలు, సలహాలు స్వీకరణ

- ఏపీలో క్రీడాభివృద్ధికి పలు సూచనలు, సలహాలు
- పాఠశాల స్థాయి నుంచే శిక్షణ ఇవ్వాలన్న పీవీ సింధు
- వేసవి శిక్షణా శిబిరాలు నిర్వహించాలని మిథాలీ రాజ్ సూచన
- క్రీడాకారులకు ప్రత్యేక కరిక్యులమ్ పరిశీలించాలన్న మల్లేశ్వరిం

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్‌లో క్రీడారంగానికి పూర్వవైభవం తీసుకొచ్చే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. ఇందులో భాగంగా, రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ తిరుపతిలో జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులతో ముఖాముఖి నిర్వహించారు. రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై వారి నుంచి విలువైన సూచనలు, సలహాలు స్వీకరించారు. కూటమి ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి కృషి చేస్తోందని, మంత్రి లోకేష్ అండగా నిలుస్తున్నారని క్రీడాకారులు ప్రశంసించారు. ఈ సందర్భంగా ప్రముఖ

మిగతా 2లో



## ఈ 9 పనులు చేస్తామని మాటివ్వండి

పెన్ పవర్ డెస్క్:ప్రధాని నరేంద్ర మోదీ కర్ణాటకలోని ఆదిచుం చనగిరి మఠాన్ని సందర్శించారు. అక్కడ ఏర్పాటు చేసిన సభలో ప్రధాని ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 9 పనుల గురించి మోదీ హామీ తీసుకున్నారు. "మీ నుంచి నాకు తొమ్మిది హామీలు కావాలి. వికసిత్ కర్ణాటక కో సం మీరంతా నాకు వాటిపై ప్రమాణం చేయండి.

మిగతా 2లో

## డీలిమిటేషన్ ఏపీ ప్రయోజనాలను దెబ్బతీస్తుంది

### చంద్రబాబుకు షర్మిల బహిరంగ లేఖ



- ఏపీ తన రాజకీయ ప్రభావాన్ని కోల్పోతుందన్న షర్మిల
- డీలిమిటేషన్ ను చంద్రబాబు వ్యతిరేకించాలని విన్నపం
- దీనిపై చర్చించేందుకు ఒకరోజు ప్రత్యేక అసెంబ్లీ సమావేశాన్ని ఏర్పలుడు చేయాలని సూచన

మిగతా 2లో

## పల్లె ప్రజల కోసం 62 అన్న క్యాంటీన్లు ప్రారంభం...


### పేదల కడుపు నిండినప్పుడే నిజమైన అభివృద్ధి అన్న చంద్రబాబు

- పల్నాడు జిల్లా ధరణికోటలో అన్న క్యాంటీన్‌ను ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా 62 గ్రామీణ ప్రాంతాల్లో క్యాంటీన్ల ఏర్పాటు
- పేదల ఆకలి తీరినప్పుడే అది నిజమైన అభివృద్ధి అని వ్యాఖ్య
- గత ప్రభుత్వం అన్నదానాన్ని అడ్డుకుందని తీవ్ర విమర్శలు
- రాష్టంలో 269కి చేరిన అన్న క్యాంటీన్ల మొత్తం సంఖ్య



పెన్ పవర్ డెస్క్:పేదల కడుపు నిండినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని, ఎంత అభివృద్ధి సాధించినా పేదలకు పట్టెడన్నం లేకపోతే అది వృధా అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. అన్నార్తుల ఆకలి తీర్చడమే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. బుధవారం పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గంలోని ధరణికోటలో

మిగతా 2లో



## రామాలయ నిర్మాణానికి కోటి రూపాయల విరాళాలు

### ఆకివీడు ఆలయంపై రఘురామకృష్ణరాజు వ్యాఖ్యలు

- అన్ని రకాల అనుమతులతో ఆకివీడు రామాలయాన్ని వైభవంగా నిర్మిస్తామన్న రఘురామ
- ఇక్కడ పురాతన రామాలయం ఉందనే విషయం తనకు సాక్షి ద్వారానే తెలిసిందని వెల్లడి
- కల్వరి టెంపుల్ వంటి వారు ప్రార్థనా మందిరాలను వ్యాపార కేంద్రాలుగా మారుస్తున్నారని ఆరోపణ

మిగతా 2లో

## సత్యసాయి జిల్లాలో భారీ పేలుడు.. ఐదుగురి మృతి...

### 12 మంది పరిస్థితి విషమం

- సత్యసాయి జిల్లా కదిరిలో భారీ పేలుడు
- డిటోనేటర్లు, గ్యాస్ సిలిండర్లు పేలడంతో ఘటన
- ప్రమాదంలో ఐదుగురు అక్కడికక్కడే మృతి
- 20 మందికి తీవ్ర గాయాలు
- క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని మంత్రి సత్యకుమార్ ఆదేశం



పెన్ పవర్ డెస్క్:శ్రీ సత్యసాయి జిల్లాలో తీవ్ర విషాద ఘటన చోటుచేసుకుంది. కదిరి మండలంలో ఓ ఇంట్లో నిల్వ ఉంచిన డిటోనేటర్లు, గ్యాస్ సిలిండర్లు పేలడంతో ఐదుగురు

మిగతా 2లో

## దొంగల్లా ఎత్తుకెళ్లడం దేనికి?

### పూడి శ్రీహరి అరెస్టుపై పేర్ని నాని నిప్పులు

- పోలీసు వ్యవస్థ దిగజారడం శోచనీయమన్న పేర్ని నాని
- జగన్ చుట్టూ ఉన్నవారిపై తప్పుడు కేసులు బనాయిస్తున్నారని మండిపాటు
- పర్యవసనాలను చంద్రబాబు అనుభవించక తప్పదని హెచ్చరిక



పెన్ పవర్ డెస్క్:వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూడి శ్రీహరి అరెస్టుపై మాజీ మంత్రి పేర్ని నాని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. టీడీపీ నేతల కళ్లలో ఆనందం కోసం పోలీసు వ్యవస్థను ఇంతలా దిగజార్చడం శోచనీ యమని మండిపడ్డారు. పూడి శ్రీహరి ఏమైనా నేరాలు చేశారా? అని ప్రశ్నించిన నాని, చట్టబద్ధంగా చర్యలు తీసుకోవాలనుకుంటే బహిరంగంగా అరెస్ట్ చేయాలి కానీ, దొంగతనంగా ఎత్తుకెళ్లడం ఏంటని నిలదీశారు. విలేకరి స్థాయి నుంచి

మిగతా 2లో

## మళ్లీ తోక జాడిస్తున్న పాక్...

### భారత్‌లో చొరబడేందుకు 800 మంది టెర్రరిస్టులు సిద్ధం!

- భారత్‌లోకి 800 మంది ఉగ్రవాదులను పంపేందుకు పాక్ భారీ కుట్ర
- సరిహద్దుల్లో 70 ఉగ్రవాద లాంచ్‌ప్యాడ్‌ల పునరుద్ధరణ
- భారత్‌లో ఎన్నికలు, మధ్యప్రాచ్య సంక్షోభమే పాక్‌కు అదును
- కొత్త వ్యూహంతో ఒకేసారి పలుచోట్ల నుంచి చొరబాట్లకు ప్లాన్

పెన్ పవర్ డెస్క్:జమ్మూ కశ్మీర్‌లో మరోసారి అలజడి సృష్టిం చేందుకు పాకిస్థాన్ భారీ కుట్రకు తెరలేపిం ది. సుమారు 800 మంది ఉగ్రవాదులను భారత్‌లోకి పంపేందుకు పాక్ నిఘా సంస్థ ఐఎస్ఐ, ఆ దేశ సైన్యం ప్రణాళికలు రచి స్తున్నట్లు భారత నిఘా వర్గాలు బుధవారం హెచ్చరించాయి. దీని కోసం నియంత్రణ రేఖ (ఎల్ఓసీ), అంతర్జాతీ య సరిహద్దు వెంబడి సుమారు 70 ఉగ్రవాద లాంచ్‌ప్యా డ్‌లను



మిగతా 2లో

## ఎడిటర్ వ్యూ

### మహిళా రిజర్వేషన్లు..

## రాజకీయ లబ్ధి కోసం బిజెపి ఎత్తుగడ

మహిళలకు చట్టసభలలో మూడో వంతు స్థానాలను రిజ్వర్వు చేయటం కోసం ఆమోదించిన చట్టం తక్షణ అమలుకు అవసరమైన సవరణల కోసం ప్రధాని నరేంద్ర మోడీ హడావిడి చేస్తున్నారు. ఈ నెల 16-18 తేదీలలో పార్లమెంటు సమావేశాలను ఏర్పాటు చేస్తున్నామని, ఈ చట్ట సవరణలను ఆమోదించటానికి సహకరించాలని ఆయన అన్ని రాజకీయ పార్టీలకు లేఖలు రాశారు. దేశంలోని ముఖ్యమైన ఐదు రాష్ట్రాల శాసనసభలకు ఎన్నికలు జరుగుతున్న వేళ, మహిళలను ప్రలోభ పెట్టి, రాజకీయ ప్రయోజనం పొందటం లక్ష్యంగా మోడీ ఈ చర్చను ముందుకు తీసుకొచ్చారు. ఎన్నికలు పూర్తయ్యే వరకు పార్లమెంటు సమావేశాలను వాయిదా వేయాలని, ఆ తర్వాత మొదట అఖిలపక్ష సమావేశం జరిపి అన్ని పార్టీల అభిప్రాయాలు తీసుకొని ముందుకు సాగాలని వివిధ రాజకీయ పార్టీలు చేస్తున్న విజ్ఞప్తులు ప్రభుత్వ చెవికెక్కటం లేదు. చట్టసభలలో మూడో వంతు స్థానాలను మహిళలకు రిజర్వేషన్ చేయాలన్న బిల్లును 2023 సెప్టెంబరులో పార్లమెంటు ఏకగ్రీవంగా ఆమోదించింది. నారీ శక్తి విధాన్ అధినియం బిల్లుకు పార్లమెటులో 454 మంది సభ్యులు అనుకూలంగా ఓటు వేయగా ఇద్దరు మాత్రమే వ్యతిరేకించారు. రాజ్యసభ ఏకగ్రీవంగా ఈ బిల్లును ఆమోదించటంతో చట్టంగా మారింది. ఈ చట్టం ప్రకారం లోక్‌సభ, రాష్ట్రాల శాసనసభలు, ఢిల్లీ శాసనసభలో 33 శాతం స్థానాలు మహిళలకు రిజర్వు చేయబడతాయి. రిజర్వేషన్లు 15 సంవత్సరాల పాటు అమలులో ఉంటాయని చట్టంలో పేర్కొన్నారు. ఈ చట్టాన్ని ఆమోదించిన తర్వాత సేకరించిన జనాభా లెక్కల ప్రాతిపదికగా లోక్‌సభ, శాసనసభల స్థానాలను పునర్వవస్థీకరణ చేసి, ఆ ప్రాతిపదికపై మహిళలకు రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రభుత్వం చెప్పింది.

2024 పార్లమెంటు, శాసనసభల ఎన్నికలలోనే ఈ చట్టాన్ని అమలు చేయాలని ప్రతిపక్షాలు పట్టుపట్టాయి. కాని జనాభా లెక్కలు, నియోజక వర్గాల పునర్వ్యవస్థీకరణ పేరుతో ప్రభుత్వం చట్టం అమలును వాయిదా వేసింది. అమలును వాయిదా వేసిన ప్రభుత్వమే ఇపుడు చట్టం అమలుకు అందరూ మద్దతివ్వాలని లేఖలు రాయటం హాస్యాస్పదంగా ఉన్నది. లేని నెపాన్ని ప్రతిపక్షాలపై మోపి, లబ్ధి పొందాలనే హ్రస్వదృష్టి మినహా, విశాల దృక్పథంతో ఆలోచించే పరిపక్వత మోడీకి లేదు.బెంగాల్ వామపక్ష ప్రభుత్వం మహిళలకు ×మొదట రిజర్వేషన్లు కల్పించింది. చట్టసభలలో మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలన్న భావన బిజెపికి ఏ కోశానా లేదు. 1977లో పశ్చిమ బెంగాల్‌లో అధికారంలోకి వచ్చిన వామపక్ష ప్రభుత్వం మొదటగా పంచాయతీ, సమితి, జిల్లా పరిషత్‌లలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లను కల్పించింది. తర్వాత దానిని 50 శాతానికి పెంచింది. పశ్చిమ బెంగాల్‌ను స్ఫూర్తిగా తీసుకొని నాటి ప్రధాని రాజీవ్ గాంధి దేశ వ్యాపితంగా స్థానిక సంస్థలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల అమలు కోసం 73, 74 రాజ్యాంగ సవరణలు తీసుకొచ్చారు. రాజ్యాంగ సవరణల తర్వాత దేశమంతటా స్థానిక సంస్థలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు జరుగుతున్నాయి.

స్థానిక సంస్థలతో పాటు పార్లమెంటు, రాష్ట్రాల అసెంబ్లీలో కూడా మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కావాలనే డిమాండ్ ఊపందుకుంది. 1996లో దేవెగౌడ ప్రధానిగా ఉన్నపుడు మహిళా రిజర్వేషన్ బిల్లును మొదటగా పార్లమెంటులో ప్రవేశపెట్టారు. తర్వాత మరికొన్ని సార్లు కూడా లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టినప్పటికీ బిజెపితో పాటు సమాజ్‌వాది, ఆర్‌జెడి లాంటి ప్రతిపక్షాలు కూడా సహకరించక పోవటంతో ఆమోదం పొందలేదు. ప్రతిసారీ ప్రభుత్వం బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టటం, తర్వాత సభ వాయిదాలు పడి, సభ కాల పరిమితి ముగిసిపోవటంతో బిల్లు కూడా మురిగిపోయేది. 2002లో పార్లమెంటులో ఈ బిల్లును ప్రవేశపెట్టినపుడు పూర్తి మద్దతు ఇస్తామని కాంగ్రెస్, వామపక్షాలు వాజ్‌పేయి ప్రభుత్వానికి హామీ ఇచ్చాయి. కాని ప్రభుత్వం బిల్లును ఆమోదించటానికి చొరవ తీసుకోలేదు. 2003లో బిల్లును రెండుసార్లు తిరిగి ప్రవేశపెట్టిన తర్వాత ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం నిర్వహించి, బిల్లును ఆమోదిస్తామని చెప్పింది. కాని ఆ తర్వాత బిల్లును వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ మనోహర్ జోషి ప్రకటించారు. కాంగ్రెస్ బిల్లును అడ్డుకుంటున్నదని, 2004 ఎన్నికలలో పూర్తి మెజారిటీ సాధించిన తర్వాత బిల్లును ఆమోదిస్తామని ఎన్నికలకు కొద్ది రోజుల ముందు వాజ్‌పేయి ప్రకటించారు. కాని 2005లో పార్లమెంటులో తిరిగి బిల్లును ప్రవేశపెట్టగా, కుల ప్రాతిపదికపై బి.సి మహిళలకు కోటాలో ప్రత్యేక కోటా ఇవ్వాలని ఉమా భారతి, ఇతర బిజెపి నాయకులు డిమాండ్ చేసి బిల్లుకు ఆటంకం కల్పించారు. సమాజ్‌వాది, ఆర్‌జెడి తదితర పార్టీలు కూడా ఆటంకాలు కల్పించినప్పటికీ, బిజెపి పూర్తి మద్దతిచ్చి, నిజాయితీగా వ్యవహరించినట్లైతే మహిళా రిజర్వేషన్ బిల్లు ఎప్పుడో ఆమోదం పొందేది.

యుపిఎ ప్రభుత్వం 2008లో ఈ బిల్లును మొదట రాజ్యసభలో ప్రవేశపెట్టింది. 2010 మార్చి 9వ తేదీన రాజ్యసభ ఈ బిల్లును మూడింట రెండొంతుల మెజారిటీతో ఆమోదించింది. ఆమోదానికి ముందు బిల్లుపై రెండు రోజులు చర్చ జరిగింది. చర్చ సందర్భంలో నాటకీయ సన్నివేశాలతో పాటు హింసాత్మక ఘటనలు కూడా చోటు చేసుకున్నాయి. కొందరు ఎంపీలు పరస్పరం దూషించుకోవటంతో పాటు చేయి చేసుకొనే పరిస్థితులు కూడా ఏర్పడ్డాయి. ఈ నేపథ్యంలో రాజ్యసభలో మహిళా రిజర్వేషన్ చట్టాన్ని ఆమోదించినప్పటికీ లోక్‌సభ ఆమోదించలేదు. మహిళా రిజర్వేషన్ల కోసం మహిళలు, వామపక్షాలు, ప్రజల నుండి ఒత్తిడి పెరుగుతుండటం, నాడు పార్లమెంటులో గణనీయ శక్తిగా ఉన్న వామపక్షాలు పూర్తి మద్దతివ్వటంతో ఇక వాయిదా వేయటం బిజెపికి సాధ్యం కాలేదు. తప్పనిసరి పరిస్థితులలో 2023లో ఆమోదించినా, అమలుకు ఆటంకాలు కల్పించింది. ఇపుడు రాజకీయ ప్రయోజనాల కోసం తక్షణం అమలు చేయాలని మోడీ యాగీ చేస్తున్నారు. మనువాద దృక్పథం జీర్ణించుకుపోయిన బిజెపి మహిళలు రాజకీయంగా ఉన్నత స్థానాలలోకి రావటాన్ని అంగీకరించదు. మహిళలను అవమానించటం, వారిని వేధించటం బిజెపి, ఆ పార్టీ సోషల్ మీడియా విభాగానికి, వారి నాయకులకు నిత్యకృత్యంగా ఉన్నది. 2002లో గుజరాత్‌లో మహిళలపై అత్యాచారాలు, హింసాకాండను ఏ విధంగా కొనసాగించారో దేశమంతా చూసింది. మోడీ ముఖ్యమంత్రిగా ఉండగానే ఈ దారుణాలు జరిగాయి. బాధితులకు సహాయం చేస్తున్న తీస్తా సెతల్వాద్ లాంటి స్వచ్ఛంద సేవకులను, రాణా ఆయూబ్ లాంటి జర్నలిస్టులను వెంటాడి వేధిస్తున్నారు. సాక్షి మాలిక్, వినేశ్ ఫోగట్ లాంటి క్రీడాకారులను బిజెపి నాయకుడు, రెజ్లింగ్ ఫెడరేషన్ అధ్యక్షుడు వేధిస్తున్నాడని రోజుల తరబడి రోదించినప్పటికీ ప్రభుత్వం పట్టించుకోలేదు. మణిపూర్‌లో మహిళలపై అత్యాచారం, నగంగా ఊరేగించటం వంటి వాటికి పాల్పడిన వారిపై ఆ ప్రభుత్వం ఏ మాత్రం చర్యలు తీసుకోలేదు. మతం, ప్రాంతం, గుర్తింపు ఆధారంగా బిజెపి వ్యవహరిస్తున్నది. తమకు కాని మతం, ప్రాంతం వారైతే ఎటువంటి దారుణాలు జరిగినా పట్టించుకోవటం లేదు. గుర్తింపు ఏదైనప్పటికీ మహిళలు మహిళలే. ఒక మహిళ గౌరవాన్ని కాపాడలేని వారు ఇతర మహిళలకు రక్షణ కల్పిస్తారన్నది కల్ల. మహిళల గౌరవాన్ని కాపాడలేని వారు వారిని రాజకీయ అధికారంలో భాగంగా చేసుకుంటారనేది కూడా నమ్మలేం. కాని ప్రస్తుతం మన దేశంలో అమలులో ఉన్న పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలో మహిళల ఓట్లు సంపాదించాలంటే వారికి రిజర్వేషన్లు, కొంత మేరకు అధికారంలో భాగం కల్పించటం తప్పనిసరి. అందువలన మనువాదం అమలు కోసం సన్నాహాలు చేస్తున్న బిజెపి కూడా మహిళలకు అధికారంలో భాగం కల్పించటం గురించి మాట్లాడుతున్నది. అందువలన మహిళా బిల్లుపై బిజెపి చేస్తున్న ప్రచారం ఎన్నికల లబ్ధి కోసం మినహా నిజంగా మహిళలకు అధికారంలో భాగం పంచటం కోసం చేస్తున్నది కాదు. మహిళలలో పెరుగుతున్న చైతన్యం, వామపక్ష ఉద్యమాల ప్రభావం, బిజెపికి తగ్గుతున్న ప్రజల మద్దతు ఇటువంటి విన్యాసాలు చేయక తప్పని పరిస్థితులను ఆ పార్టీకి కల్పిస్తున్నాయి. బిజెపి ఎటువంటి వాగ్దానాలు చేసినప్పటికీ మహిళల హక్కుల సాధన కోసం జరుగుతున్న పోరాటాలను అడ్డుకోవటం, దారి తప్పించటం ఆ పార్టీకి సాధ్యం కాదు.

# డీలిమిటేషన్ ఏపీ ప్రయోజనాలను దెబ్బతీస్తుంది

నియోజకవర్గాల పునర్విభజన అంశంపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల ముఖ్యమంత్రి చంద్రబాబుకు మూడు పేజీల బహిరంగ లేఖ రాశారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన 2011 జనాభా లెక్కల ఆధారిత పునర్విభజన ప్రక్రియ రాష్ట్ర ప్రయోజనాలను దారుణంగా దెబ్బతీస్తుందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుత ప్రతిపాదనల వల్ల ఆంధ్రప్రదేశ్ తన రాజకీయ ప్రభావాన్ని కోల్పోవడమే కాకుండా, వేల కోట్ల రూపాయల ఆర్థిక అవకాశాలను కూడా నష్టపోతుందని షర్మిల హెచ్చరించారు. ఇది రాష్ట్ర భవిష్యత్తుకు పెద్ద ముప్పుగా మారుతుందని పేర్కొన్నారు. దక్షిణాది రాష్ట్రాలకు, ముఖ్యంగా ఏపీకి అన్యాయం చేసే ఈ డీలిమిటేషన్ ప్రక్రియను ముఖ్యమంత్రిగా చంద్రబాబు బహిరంగంగా, నిస్సంకోచంగా వ్యతిరేకించాలని ఆమె కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, పార్టీలకతీతంగా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 25 మంది లోక్‌సభ సభ్యులు, 11 మంది రాజ్యసభ సభ్యులను ఏకతాటిపైకి తీసుకురావాలని సూచించారు. పార్లమెంటులో ఈ బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేసేలా అందరినీ ప్రోత్సహించాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై చర్చించేందుకు అత్యవసరంగా ఒకరోజు ప్రత్యేక శాసనసభ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని షర్మిల కోరారు. డీలిమిటేషన్ ఫ్రేమ్‌వర్క్‌ను తిరస్కరిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసి, దానిని కేంద్రానికి పంపాలని సూచించారు. ఇది కేవలం రాజకీయ నిర్ణయం మాత్రమే కాదని, భావితరాల భవితను కాపాడే రాజ్యాంగ బాధ్యతని ఆమె గుర్తు చేశారు. కేంద్రంలో అధికార కూటమిలో భాగస్వామిగా ఉన్న టీడీపీ, రాష్ట్ర హక్కుల కోసం గట్టిగా నిలబడాలని ఈ లేఖ ద్వారా ఆమె విజ్ఞప్తి చేశారు.

## క్రీడా దిగ్గజాలతో నారా లోకేశ్ ముఖాముఖి... సూచనలు, సలహాలు స్వీకరణ

- మొదటి పేజి తరువాయి

బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు మాట్లాడుతూ, పాఠశాల స్థాయి నుంచే పిల్లలకు ఇష్టమైన క్రీడలో శిక్షణ ఇవ్వాలని సూచించారు. భారత మహిళా క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్ వేసవి శిక్షణా శిబిరాలు ఏర్పాటు చేయాలని, ప్రతిభావంతులను గుర్తించి ప్రోత్సహించాలని కోరారు. అర్జున అవార్డు గ్రహీత కరణం మల్లేశ్వరి మాట్లాడుతూ, ఢిల్లీ స్పోర్ట్స్ యూనివర్సిటీ తరహాలో ఏపీలోనూ క్రీడాకారుల కోసం ప్రత్యేక కరిక్యులమ్ రూపొందించే అంశాన్ని పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు.

గతంలో తనకు మంత్రి లోకేష్ అండగా నిలిచారని ప్రముఖ అథ్లెట్ యర్రాజీ జ్యోతి గుర్తుచేసుకున్నారు. అథ్లెటిక్స్‌తో పాటు ఇతర క్రీడలకు మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలని కోరారు. డీఎస్సీలో స్పోర్ట్స్ కోటా కింద 421 మందికి ఉద్యోగాలు కల్పించడం పట్ల ఖోఖో క్రీడాకారుడు శివారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని హాకీ క్రీడాకారులను ప్రోత్సహించాలని హాకీ క్రీడాకారిణి రజని కోరారు. 2028 ఒలింపిక్స్‌కు సిద్ధమవుతున్న తనకు ప్రభుత్వం ఆర్థిక సాయం ద అందించాలని బ్యాడ్మింటన్ క్రీడాకారిణి సూర్య చరిష్మ అభ్యర్థించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో క్రీడారంగం మళ్లీ అభివృద్ధి పథంలో పయనిస్తుందని పలువురు క్రీడాకారులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో కిడాంబి శ్రీకాంత్, ఇల్లూరి అజయ్ కుమార్ రెడ్డి, లలిత్ బాబు, షేక్ అర్షద్‌తో పాటు పలువురు క్రీడాకారులు, శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు పాల్గొన్నారు.

# రామాలయ నిర్మాణానికి కోటి రూపాయల విరాళాలు

పశ్చిమగోదావరి జిల్లా ఆకివీడులో రామాలయ పునర్నిర్మాణం కోసం భక్తుల నుంచి కోటి రూపాయల విరాళాలు సమకూరాయని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు వెల్లడించారు. ఈ ఆలయ నిర్మాణానికి సంబంధించి హైకోర్టులో జరుగుతున్న విచారణపై ఆయన ఈరోజు స్పందించారు. త్వరలోనే అన్ని రకాల ప్రభుత్వ అనుమతులతో అత్యంత వైభవంగా ఆలయాన్ని నిర్మిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఆకివీడులో పురాతన రామాలయం ఉందనే విషయం సాక్షి మీడియా కథనాల ద్వారానే తనకు మొదట తెలిసిందని, అయితే అక్కడకు వెళ్లినప్పుడు తనపై దాడి చేయించారని రఘురామ ఆరోపించారు. అనుమతి లేకుండా ఆలయం నిర్మిస్తున్నారని న్యాయవాది జడా శ్రవణ్ మరికొందరు హైకోర్టులో పిటిషన్ వేశారని, దీనిపై నేడు విచారణ జరిగిందని తెలిపారు. ఆలయం, మసీదు లేదా చర్చి.. ఏదైనా సరే జిల్లా కలెక్టర్ అనుమతి తప్పనిసరని, చట్టబద్ధంగానే రామాలయ నిర్మాణం చేపడతామని కోర్టుకు విన్నవించినట్లు చెప్పారు. ఆలయ నిర్మాణానికి నిబంధనలు గుర్తు చేస్తున్నారని, కానీ కొందరు నిర్వహిస్తున్న చర్చిలకు మాత్రం ఎటువంటి అనుమతులు లేవని రఘురామ ఆరోపించారు. తాడేపల్లిగూడెంలో మీటింగ్ హాల్ పేరుతో అనుమతి తీసుకుని చర్చిగా మార్చారని, దీనిపై అధికారులు నోటీసులు ఇచ్చినా స్పందన లేదని మండిపడ్డారు. నంబూరు వద్ద ఉన్న కల్వరి టెంపుల్‌తో సహా పలు ప్రాంతాల్లో ప్రార్థనా మందిరాలను వ్యాపార కేంద్రాలుగా మారుస్తున్నారని, ఇలాంటి అక్రమ నిర్మాణాలపై అధికారులు విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## పల్లె ప్రజల కోసం 62 అన్న క్యాంటీన్లు ప్రారంభం...

- మొదటి పేజి తరువాయి

ఏర్పాటు చేసిన గ్రామీణ అన్న క్యాంటీన్‌ను ఆయన కార్మికులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రూ.5 వెచ్చించి టోకెన్ కొనుగోలు చేసి, అక్కడి కార్మికులతో కలిసి భోజనం చేశారు. అంతకుముందు, క్యాంటీన్‌కు వచ్చిన పేదలకు, కార్మికులకు ఆయనే స్వయంగా వడ్డించారు. ఈ కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ, "పేదవాడి ఆకలి తీర్చడానికే ప్రజా ప్రభుత్వం అన్న క్యాంటీన్లు తెచ్చింది. ఎన్టీఆర్ రూ.2కే కిలో బియ్యం ఇచ్చి ఆహార భద్రతకు నాంది పలికారు. అదే స్ఫూర్తితో సంక్షేమాన్ని కొనసాగిస్తున్నాం" అని అన్నారు. 2024లో అధికారంలోకి రాగానే తొలుత పట్టణాల్లో, ఇప్పుడు గ్రామీణ ప్రాంతాల్లోనూ అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశామని గుర్తుచేశారు. కొత్తగా 62 గ్రామీణ క్యాంటీన్లు ప్రారంభం కావడంతో, రాష్ట్రంలో మొత్తం క్యాంటీన్ల సంఖ్య 269కి చేరిందని, త్వరలో మరో 5 సిద్ధమవుతాయని వివరించారు. అన్న క్యాంటీన్ల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా రోజూ 2.10 లక్షల మంది ఆకలి తీర్చుకుంటున్నారని, దీనికోసం ప్రభుత్వం రోజుకు రూ.54 లక్షలకు పైగా ఖర్చు చేస్తోందని సీఎం తెలిపారు. నాణ్యమైన భోజనం అందించడంలో అక్షయపాత్ర ఫౌండేషన్ సేవలను ఆయన అభినందించారు. కొత్తగా ప్రారంభించిన క్యాంటీన్ల నిర్మాణానికి రూ.43 కోట్లు, వాటి నిర్వహణకు ఏడాదికి అదనంగా రూ.58 కోట్లు ఖర్చవుతుందని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా గత వైసీపీ ప్రభుత్వంపై చంద్రబాబు తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. "గత పాలకులు అన్న క్యాంటీన్లను మూసివేసి పేదల పొట్టగొట్టారు. వారికి విధ్వంసం, హింస, కూల్చడం మాత్రమే తెలుసు. అందుకే ఆ పార్టీ పేరును 'గొడ్డలి పార్టీ'గా మార్చుకోవాలి. ఒక రాజకీయ పార్టీగా ఉండే అర్హతను వైసీపీ కోల్పోయింది" అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే ప్రవీణ్, జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా తదితరులు పాల్గొన్నారు.

### దొంగల్లా ఎత్తుకెళ్లడం దేనికి?

## పూడి శ్రీహరి అరెస్టుపై పేర్ని నాని నిప్పులు

- మొదటి పేజి తరువాయి

ఎదిగిన వ్యక్తిని ఉగ్రవాదిలా చిత్రీకరిస్తూ కంప్యూటర్లు, ఫోన్లు సీజ్ చేయడం దారుణమన్నారు.

జగన్ చుట్టూ ఉన్నవారిని భయపెట్టాలనే కుట్రతోనే 20 నెలలుగా తప్పుడు కేసులు బనాయిస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి చర్యలతో, జగన్ వెంట జెండా మోసేవారిని ఆపలేరని స్పష్టం చేశారు. "శ్రీహరిని 15 రోజులు జైల్లో పెట్టగలరు, అంతకంటే ఏం చేయగలరు? జైలు నుంచి వచ్చాక ఆయన మళ్ళీ జగన్ కోసమే పనిచేస్తారు" అని అన్నారు. లోకేశ్ మాటలు విని పోలీసు వ్యవస్థను పతనావస్థకు తీసుకెళుతున్నారని, దీని పర్యవసానాలను చంద్రబాబు అనుభవించక తప్పదని హెచ్చరించారు. రాజకీయ కక్షల కోసం పోలీసులను వాడుకున్న ఏ ప్రభుత్వం కూడా బతికి బట్టకట్టలేదని గుర్తు చేశారు. ప్రభుత్వం చేస్తున్న తప్పులను ప్రశ్నిస్తున్నందుకే అక్రమ అరెస్టులకు పాల్పడుతున్నారని, ప్రజలు ఇప్పటికే చంద్రబాబుకు మంగళహారతి పాడేందుకు సిద్ధంగా ఉన్నారని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా తప్పుడు కేసులు పెట్టడం మానుకోవాలని, అధికార దుర్వినియోగానికి పాల్పడవద్దని చంద్రబాబు, లోకేశ్ లకు హితవు పలికారు. పోలీసులు కూడా అతిగా వ్యవహరించి భవిష్యత్తులో ఇబ్బందులు కొనితెచ్చుకోవద్దని సూచించారు.

## మత్స్యకారులకు సీఎం చంద్రబాబు ద్రోహం

- మొదటి పేజి తరువాయి

ప్రశ్నించారు. చంద్రబాబు ప్రభుత్వం మత్స్యకారులకు మేలు చేయకపోగా, వారి పొట్ట కొడుతోందని విమర్శించారు. జువ్వలదిన్నె నుంచి మత్స్యకారులను తరిమివేసేందుకు కుట్ర జరుగుతోందని ఆరోపించారు. మార్చి 12న నారా లోకేశ్ జువ్వలదిన్నెను సందర్శించగా, 16న ఇక్కడ సీజ్ చేసిన బోట్లు ఎత్తుకెళ్లిపోయారని జగన్ ఆరోపించారు. అధికారంలో ఉన్న పెద్దలే ఈ దొంగతనం చేశారని, అందుకే ఒక్కరినీ అరెస్టు చేయలేదని అన్నారు. బోట్లు ఎత్తుకెళ్లేవారికి ముఖ్యమంత్రి కొడుకు ఆశీస్సులు ఉన్నాయని సంచలన వ్యాఖ్యలు చేశారు. మూడేళ్లు కళ్లు మూసి తెరిచేలోగా గడిచిపోతాయని, ఆ తర్వాత వచ్చేది తమ ప్రభుత్వమేనని జగన్ ధీమా వ్యక్తం చేశారు. తాము అధికారంలోకి రాగానే ప్రైవేట్ డిఫెన్స్ కంపెనీని ఇక్కడి నుంచి తరలిస్తామని హామీ ఇచ్చారు. ఫిషింగ్ హార్బర్లు మత్స్యకారుల హక్కు అని, వాటిని చంద్రబాబు తాత కూడా వారి నుంచి తీసుకోలేరని జగన్ స్పష్టం చేశారు.

## ఈ 9 పనులు చేస్తామని మాటివ్వండి

- మొదటి పేజి తరువాయి

ఈ ప్రమాణాలను శ్రద్ధగా, నిజాయతీగా పాటిస్తే కర్ణాటకతో పాటు దేశ అభివృద్ధి వేగంగా జరుగుతుంది" అని మోదీ వెల్లడించారు. ప్రధాని అడిగిన హామీలు ఏంటంటే..

నీళ్లను వృథా చేయకుండా పొదుపుగా వాడదాం.
పబ్లిక్ ప్రదేశాల్లో పరిశుభ్రతను పాటిద్దాం
అమ్మ పేరుతో మొక్కలు నాటుదాం.
'వోకల్ ఫర్ లోకల్' స్వదేశీయతను చాటి చెబుదాం.
జాతీయ పర్యావరణ రంగాన్ని అభివృద్ధి చేద్దాం.
రసాయనాలు లేకుండా పంట సాగు చేద్దాం.
ఆహారంలో మిల్లెట్స్‌ని భాగం చేసుకుందాం.
నూనె పదార్థాలను పూర్తిగా తగ్గిద్దాం.
ఫిట్‌గా, బరువుని అదుపులో ఉంచుతూ, ప్రకృతికి సేవ చేద్దాం

ఇక, ఆయుష్మాన్ భారత్ పథకంలో భాగంగా కొన్ని కోట్ల మంది ప్రజలకు ఉచితంగా వైద్య సౌకర్యం అందిస్తున్నామని మోదీ ఈ సందర్భంగా వెల్లడించారు. ప్రస్తుతం ఈ పథకం కింద 70 ఏళ్లు పైబడిన వృద్ధులకు కూడా అవకాశం కల్పించామని గుర్తుచేశారు.

# మళ్లీ తోక జాడిస్తున్న పాక్...

## భారత్‌లో చొరబడేందుకు 800 మంది టెర్రరిస్టులు సిద్ధం!

- మొదటి పేజి తరువాయి

పునరుద్ధరిం చినట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం ప్రపంచ దేశాల దృష్టి మధ్యప్రాచ్య సంక్షోభంపై కేంద్రీకృతమై ఉండటం, అదే సమయంలో భారత్‌లో పలు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతుండటంతో ఇదే అదునుగా భావించి పాక్ ఈ కుట్రకు పాల్పడుతోందని ఓ అధికారి తెలిపారు. ఈ అవకాశాన్ని వాడుకొని భారీ ఎత్తున ఉగ్రవాదులను కశ్మీర్‌లోకి పంపాలని ఐఎస్ఐ, పాక్ సైన్యం భావిస్తున్నట్లు నిఘా వర్గాలు పేర్కొన్నాయి. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని లాంచ్‌ప్యాడ్‌లకు ఇప్పటికే పెద్ద సంఖ్యలో ఉగ్రవాదులను తరలించి, చొరబాటుకు సిద్ధంగా ఉంచారని సమాచారం. ఇటీవలి కాలంలో భారత భద్రతా బలగాల అప్రమత్తతతో పలు చొరబాటు యత్నాలు విఫలమయ్యాయి. దీంతో పాక్ తన వ్యూహాన్ని మార్చుకుంది. ఇప్పుడు ఒకేసారి పలు ప్రాంతాల నుంచి 10 నుంచి 15 మంది చొప్పున ఉగ్రవాదుల బృందాలను పంపి, భద్రతా బలగాల దృష్టిని మరల్చాలని చూస్తోంది. ఈ పద్ధతిలో కనీసం కొందరైనా లోపలికి ప్రవేశించగలరని వారు భావిస్తున్నారు. గతేడాది భారత బలగాలు నిర్వహించిన 'ఆపరేషన్ సిందూర్' తర్వాత ఉగ్రవాద మౌలిక సదుపాయాలు దెబ్బతినడంతో పాక్‌పై ఒత్తిడి పెరిగింది. దీంతో కశ్మీర్‌లో కార్యకలాపాలు నిలిచిపోవడంపై లష్కరే తోయిబా వంటి ఉగ్రవాద సంస్థల నుంచి ఐఎస్ఐపై ఒత్తిడి వస్తున్నట్లు తెలుస్తోంది. స్థానిక నెట్‌వర్క్‌లు బలహీనపడటంతో, సరిహద్దుల నుంచి శిక్షణ పొందిన, యుద్ధ నైపుణ్యం ఉన్న ఉగ్రవాదులను పంపి భారీ దాడులకు పాల్పడాలని ఐఎస్ఐ యోచిస్తున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.

## సత్యసాయి జిల్లాలో భారీ పేలుడు.. ఐదుగురి మృతి...

- మొదటి పేజి తరువాయి

మృతి చెందారు. ఈ ఘోర ప్రమాదంలో మరో 20 మంది గాయపడ్డారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర భయాందోళనలు సృష్టించింది. వివరాల్లోకి వెళితే, కదిరి మండలం కుమ్మరవాండ్లపల్లి గ్రామంలోని ఓ కూలీ ఇంట్లో మంగళవారం ఈ దుర్ఘటన జరిగింది. ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన నాలుగు డిటోనేటర్లు మొదట పేలాయి. ఈ పేలుడు ధాటికి మంటలు చెలరేగి, అక్కడే ఉన్న గ్యాస్ సిలిండర్లకు అంటుకున్నాయి. దీంతో భారీ శబ్దంతో పేలుడు సంభవించి, ఇల్లు పూర్తిగా ధ్వంసమైంది. ఈ ప్రమాదంలో ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందారు. ప్రమాద సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను హుటాహుటిన కదిరి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. గాయపడిన వారిలో 12 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్టు వైద్యులు తెలిపారు. ఈ దుర్ఘటనపై మంత్రి సత్యకుమార్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి, అక్రమంగా డిటోనేటర్లు ఎందుకు నిల్వ ఉంచారనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.

# ఇరాన్‌కు ఇక ఆయుధాలు పంపబోమని చైనా చెప్పింది

- మొదటి పేజి తరువాయి

చేశారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో, వ్యూహాత్మకంగా కీలకమైన హర్మూజ్ జలసంధిని శాశ్వతంగా తెరిచి ఉంచేందుకు తాను చేస్తున్న ప్రయత్నాలకు చైనా మద్దతు తెలిపిందని ఆయన పేర్కొన్నారు. ఈ విషయంపై తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్'లో ట్రంప్ ఒక పోస్ట్ చేశారు. "ఇకపై హర్మూజ్ ను మూసి ఉంచడం జరగదు. హర్మూజ్ జలసంధిని నేను శాశ్వతంగా తెరుస్తుండటం చైనాకు చాలా సంతోషాన్నిచ్చింది. అమెరికాతో పాటు ప్రపంచం కోసం నేను ఈ పని చేస్తున్నాను. వారు ఇరాన్‌కు ఆయుధాలు పంపబోమని అంగీకరించారు" అని ఆయన రాసుకొచ్చారు. ప్రపంచ ఇంధన సరఫరాలో హోర్ముజ్ జలసంధి చాలా కీలకమైనది. ఇటీవలి కాలంలో ఈ ప్రాంతంలో ఉద్రిక్తతలు పెరిగాయి. మరోవైపు, చైనా ఇరాన్‌కు ఆయుధాలు సరఫరా చేస్తోందంటూ గతంలో వార్తలు వచ్చిన నేపథ్యంలో ట్రంప్ తాజా వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో తనకున్న సంబంధాల గురించి కూడా ట్రంప్ ప్రస్తావించారు. "నేను చైనా వెళితే అధ్యక్షుడు షీ జిన్ పింగ్ నన్ను గట్టిగా ఆలింగనం చేసుకుంటారు. మేమిద్దరం కలిసి తెలివిగా పనిచేస్తున్నాం. ఇది యుద్ధం కన్నా మంచిది కదా?" అని వ్యాఖ్యానించారు. అయితే, అవసరమైతే యుద్ధానికి కూడా అమెరికా సిద్ధమేనని హెచ్చరించారు. కాగా, అమెరికాతో ఇరాన్ చర్చలకు పాకిస్థాన్ మధ్యవర్తిత్వం నెరుపుతున్నప్పటికీ, ఇరాన్ ను చర్చల వరకు తీసుకురావడం వెనుక చైనా హస్తం ఉందని ఇప్పటికే పలు కథనాలు వచ్చాయి. తెరవెనుక చైనా మంత్రాంగం నడుపుతోందని భావిస్తున్నారు. ఈ క్రమంలో, ట్రంప్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

పెన్ పవర్
మార్కాపురం - ప్రకాశం

# ప్రజల సౌకర్యాలు కల్పించటమే లక్ష్యం

### రాచర్ల గేట్ వద్ద గ్రీన్ మ్యాట్‌ల పందిరి ఏర్పాటు -ఎమ్మెల్యే ముత్తుముల

**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్15**

గిద్దలూరు పట్టణంలోని రాచర్ల గేట్ వద్ద రైలు రాక పోకల సమయంలో రైల్వే గేట్ వేసినపుడు సుమారు 10 నుండి 25 నిమిషాలు సమయం పడుతుంది , ఎండలు తీవ్రంగా ఉన్నాయని "ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని రాచర్ల గేట్ వద్ద ప్రయాణికులకు స్వల్ప ఉపశమనం కలిగేలా సంబంధిత అధికారులతో గ్రీన్ మ్యాట్‌లు పందిళ్లు ఏర్పాటు చేయించారు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ఉదయం రాచర్ల గేట్



దగ్గర కు వెళ్లి గ్రీన్ మ్యాట్ పందిళ్లు పరిశీలించి పరిసర ప్రాంతాల నుండి వచ్చే ప్రజలకు, వాహనాలకు ఇబ్బందులు పడకుండా తగిన సదుపాయాలు అందించాలని ప్రజల దాహార్తి కోసం చలివెంద్రాలు ఏర్పాటు చేయాలి అని అధికారులను ఆదేశించారు వేసవి ఎండల తాపం నుంచి ఉపశమనం... ప్రజల సౌకర్యం కోసమే ఈపందిళ్లు వెయియించటం జరిగిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజలకు సౌకర్యాల కల్పనకు తాము , ప్రభుత్వం సంకల్పమన్నారు.

# పట్టణాన్ని పరిశుభ్రమైన వాతావరణంలో ఉంచుతా

### - 4 వార్డుల్లో ఎమ్మెల్యే ఇంటూరి విస్తృత పర్యటన -పారిశుద్ధ్యంపై స్థానికుల ద్వారా అభిప్రాయ సేకరణ

### -సిబ్బంది పనితీరు సరిగా లేదని పలుమార్లు ఆగ్రహం

### -పెండింగ్ రోడ్లు, కాలువల నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశం -ఎమ్మెల్యే పర్యటన పట్ల ప్రజల్లో విశేష స్పందన





**కందుకూరు పెన్ పవర్ ఏప్రిల్ 15**

కందుకూరు పట్టణాన్ని పరిశుభ్రమైన వాతావరణంలో ఉంచేందుకు నిరంతరం కృషి చేస్తానని అందుకు ప్రజలు కూడా సహకరించాలని స్థానిక శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. బుధవారం పొద్దుపొద్దున్నే ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, కందుకూరు మున్సిపాలిటీలో వార్డుల పర్యటనకు శ్రీకారం చుట్టారు. అధికారులు, నాయకులతో కలిసి కాలినడకన వార్డుల్లో కలియదిరుగుతూ ప్రజలతో మమేకమయ్యారు. ప్రతి ఇంటికి వెళ్లి పలకరిస్తూ సమస్యలు తెలుసుకున్నారు.1 నుంచి 4 వార్డుల పరిధిలోని ఉప్పుచెరువు, జనార్ధన కాలనీ, టి ఆర్ ఆర్ కాలేజీ పడమర వైపు, బలరామయ్య తోట, ఆర్టిసి డిపో ఉత్తరం వైపు ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. కొన్నిచోట్ల రోజుల తరబడి సైడ్ కాలువలు శుభ్రం చేయడం లేదని, ఫలితంగా దోమలు, దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నామని పలువురు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. కాలువలలో నిలిచిన మురుగునీరు, పేరుకుపోయిన చెత్తను ఎమ్మెల్యే కి స్వయంగా చూపించారు. ప్రతిబజారులో మురుగునీటి పారుదల, శానిటేషన్ ను ప్రత్యేకంగా పరిశీలించిన ఎమ్మెల్యే మున్సిపాలిటీ సిబ్బందిపై పలుసార్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల నుంచి లోఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయని, ఎన్నిసార్లు హెచ్చరించినా తీరు మారడం లేదన్నారు. ఇకనుంచి తరచుగా వార్డుల్లో ఆకస్మికంగా పర్యటిస్తానని చెప్పారు.

3వ వార్డు ఎన్జీవో కాలనీ భూములు 15 సంవత్సరాలుగా నిషేధిత 22ఏ జాబితాలో ఉంటే, తాను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించిన విషయాన్ని స్థానికులకు ఎమ్మెల్యే గుర్తుచేశారు. సమస్య తీరిపోయినందున, కాలనీలో అన్ని రోడ్లు అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే నాగేశ్వరరావు చెప్పారు.

ఆర్టీసీ డిపోలో చెత్త పేరుకుపోయి ఉండడాన్ని ఎమ్మెల్యే గమనించి, డస్ట్ బిన్లు ఏర్పాటు చేసుకోవాలని డిపోమేనేజర్ కు సూచించారు. అలాగే, డిపో ఉత్తరంవైపు రోడ్డులో సైడ్ కాలవపై ఆక్రమణలను వెంటనే తొలగించాలని మున్సిపల్ కమిషనర్ అనూషను ఆదేశించారు. కొత్తగా భవనాలు నిర్మించుకునే వారికి నోటీసులు ఇచ్చి, వ్యర్థాలను సైడ్ కాలువల్లో వెయ్యకుండా చూడాలన్నారు. 4 వార్డుల్లో ఇంకా నిర్మించాల్సిన సీసీరోడ్లు, డ్రైనేజీ కాలువలకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఆర్థిక వనరులను బట్టి, ప్రాధాన్యత క్రమంలో ఒక్కొక్కటిగా పూర్తి చేయాలన్నారు. డ్రైనేజీ నిర్మాణాల్లో లెవెల్స్ సక్రమంగా పాటించకపోతే, సదరు కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపులు నిలిపివేయాలని కూడా ఎమ్మెల్యే ఆదేశించారు. స్థానిక నాయకులు ప్రతిరోజు వార్డుల్లో పర్యటిస్తూ, శానిటేషన్ పై దృష్టిపెట్టాలని, ప్రజలకు ఇబ్బంది కలగకుండా మునిసిపల్ సిబ్బందికి నిర్దేశం చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ కమిషనర్ అనూష, డిఈ గణపతి,కిపట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, నియోజకవర్గ బిజెపి కన్వీనర్ ఘట్టమనేని హరిబాబు, నెల్లూరు పార్లమెంటు ఉపాధ్యక్షుడు ఉన్నం వీరాస్వామి, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధు, ఏపీఈడబ్ల్యుఐడీ కార్పొరేషన్ డైరెక్టర్ పోకూరి రాంబాబు, రాష్ట్ర ముస్లిం మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, రాష్ట్ర వాణిజ్యభాగం కార్యనిర్వాహక కార్యదర్శి కూనం నరేంద్ర, నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి చదలవాడ కొండయ్య, వార్డు అధ్యక్షులు చల్లా మహేంద్ర, పువ్వాడి కోటయ్య, పొడపాటి మాధవ, పార్టీ నాయకులు ముచ్చు వేణు, గడ్డం మాలకొండయ్య, పులి నాగరాజు, చుండూరి శ్రీను, యర్రా మునలయ్య, పువ్వాడి మురళి, మచ్చా మనోహర్, నల్లూరి సూర్యనారాయణ, ముప్పవరపు వేణు, భవనాసి వెంకటేశ్వర్లు, పీలా శ్రీను, మంచిరాజు మురళీమోహన్, సవిడిబోయిన వెంకటకృష్ణ, గుర్రం మధు, షేక్ కాలేషా, సుబ్బరాజు, వడ్డేళ్ళ రవిచంద్ర, నందనవనం రామసుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా లోకేశ్ నియామకం పై మంత్రి గొట్టిపాటి హర్షం



**అద్దంకి ఆర్.సి(పెన్ పవర్) ఏప్రిల్ 15:**

తెలుగుదేశం పార్టీ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నారా. లోకేష్ నియామకం పట్ల రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి. రవికుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన నారా. లోకేశ్ కు తన హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. జాతీయ కార్యనిర్వహక అధ్యక్షుడుగా లోకేశ్ నియామకం కావడం ఆయన సమర్ధవంతమైన నాయకత్వానికి దక్కిన గొప్ప గుర్తింపని మంత్రి పేర్కొన్నారు. ?లోకేష్ నాయకత్వంలో పని చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా యువత ప్రస్తుతం మరింత ఉత్సాహం చూపిస్తున్నారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. గతంలో ఆయనపై విమర్శలు చేసిన వారికి యువగళం పాదయాత్ర ద్వారా లోకేశ్ గట్టి సమాధానం ఇచ్చారని గుర్తు చేశారు. ఇప్పటికే విద్య, ఐటీ శాఖ మంత్రిగా రాష్ట్రానికి అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు తీసుకురావడంలో లోకేష్ కీలక పాత్ర పోషించారని కొనియాడారు. ?అభివృద్ధి చెందిన ఇతర రాష్ట్రాలకు పోటీగా ఆంధ్రప్రదేశ్‌కు భారీగా పెట్టుబడులు తీసుకురావడంలో ఆయన కృషి ఎంతో ఉందని అభిప్రాయపడ్డారు. తాజాగా ప్రకటించిన కొత్త కమిటీల ద్వారా పార్టీ క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం అవుతుందని మంత్రి గొట్టిపాటి. రవికుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు.




# ఇద్దరు ఫీల్డ్ అసిస్టెంట్లు సస్పెండ్..?

**పుల్లల చెరువు పెన్ పవర్ ఏప్రిల్ 15**

మండలంలో ఉపాధి హామీ పథకం అమలుపై భారీ దుమారం రేగింది. రెండు గ్రామ పంచాయతీలకు చెందిన ఫీల్డ్ అసిస్టెంట్లను అకస్మాత్తుగా సస్పెండ్ చేయడం సంచలనంగా మారింది. అధికారుల ఈ హఠాత్ నిర్ణయం మండల వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారి, పథకం నిర్వహణలో ఉన్న లోపాలపై తీవ్ర అనుమానాలకు తావిస్తోంది. విధుల నిర్వహణలో నిర్లక్ష్యం, పనుల అమలులో అవకతవకలు, మస్టర్ రోల్స్‌లో గందరగోళం, హాజరు పట్టికల్లో తేడాలు వంటి ఆరోపణలు తీవ్రరూపం దాల్చడంతోనే ఈ చర్యలు తీసుకున్నట్లు సమాచారం. కొంతకాలంగా వస్తున్న ఫిర్యాదులు చివరకు అధికార యంత్రాంగాన్ని కదిలించాయి. ఉన్నతాధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, రహస్యంగా నివేదికలు సేకరించినట్లు తెలిసింది. ఆ నివేదికల ఆధారంగానే ఈ సస్పెన్షన్ చర్యలు అమలయ్యాయని అధికార వర్గాలు చెబుతున్నాయి. అయితే, ఈ వ్యవహారం మరో మలుపు తిరిగింది. సస్పెండ్ అయిన వారిలో ఒకరు తానే రాజీనామా చేశానని చెప్పుకుంటుండగా, మరొకరు తాను ఎలాంటి తప్పు చేయలేదని గట్టిగా వాదిస్తున్నారు. తమపై జరిగిన చర్యలను అన్యాయంగా అభివర్ణిస్తూ, సస్పెన్షన్ విషయాన్ని గోప్యంగా ఉంచారని ఆరోపిస్తున్నారు. చిన్న సాంకేతిక లోపాలను పెద్ద సమస్యలుగా చూపించి చర్యలు తీసుకున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక గ్రామస్థుల్లో మాత్రం ఆందోళన నెలకొంది. ఉపాధి హామీ పనులు నిలిచిపోతాయా? అనే ప్రశ్న తలెత్తింది. వేసవి కాలంలో ఈ పనులపైనే ఆధారపడే కార్మికులకు ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉందని గ్రామాల్లో చర్చ జరుగుతోంది. వెంటనే ప్రత్యామ్నాయ సిబ్బందిని నియమించి పనులు ఆగకుండా కొనసాగించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇదిలా ఉండగా, జిల్లా స్థాయి అధికారులు ఈ వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకున్నట్లు సమాచారం. తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తూనే, నిర్దోషులైన వారికి న్యాయం జరుగుతుందని హామీ ఇస్తున్నారు. పూర్తి స్థాయి విచారణ తర్వాత మరిన్ని సంచలన విషయాలు బయటపడే అవకాశముందని అధికార వర్గాలు సంకేతాలు ఇస్తున్నాయి. మొత్తానికి పుల్లల చెరువులో ఉపాధి హామీ పథకం చుట్టూ మబ్బులు కమ్ముకున్నాయా..? లేక అవినీతి మూలాలు బయటపడుతున్నాయా..? అన్నది ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.

# ప్రత్యేక అధికారుతతో సమీక్ష

### -ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి

**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 15**

గిద్దలూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో బుధవారం "ప్రాంత అభివృద్ధి "ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రత్యేక అధికారుల సమావేశం ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డినిర్వహించి అధికారుల కు పలు ఆదేశాలు జారీచేశారు ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నియోజకవర్గం అభివృద్ధి , ప్రజా సమస్యల కోసం ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.ఎండలు తీవ్రంగా ఉన్నాయని ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్న నేపథ్యంలో గ్రామాల్లో ఎక్కడా నీటి సమస్య తలెత్త కుండా అధికారులు ప్రతీ గ్రామంలో స్వయంగా వెళ్లి సమస్య తెలుసుకొని వెంటనే నీరు అందేలా చూడాలి అని ఆర్ డి బ్ల్యూ ఎస్ అధికారులకు ఎమ్మెల్యే ను ఆదేశించారు. గత కొన్ని రోజులుగా పాఠశాల , హాస్టల్ లో




ఆకస్మిక తనిఖీ లో భాగంగా విద్యార్థులు , త్రాగునీరు అందించు ఆర్ ఓ వాటర్ ప్లాంట్లను పరిశీలించగా అన్ని నిరుపయోగంగా ఉన్నాయని , తరగతి గదులు , బాత్రూమ్ లు అపరిశుభ్రత , కొరత ఉన్నాయని విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని సత్వరమే పరిష్కారం చేయాలి అని ఎమ్ ఈ ఓ లను ఆదేశించారు రెవిన్యూ శాఖ కి సంబంధించిన పొలం , పట్టాదారు , ఆన్ లైన్ , పాస్ బుక్స్ సమస్యలు వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులతో సమావేశంలో ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం కూటమి ప్రభుత్వం మన వెనుకబడిన నియోజకవర్గశీ పై ప్రత్యేక దృష్టి పెట్టడం అభివృద్ధి లో రాష్ట్రం లో 6 వ స్థానంలో జిల్లాలో మొదటి స్థానంలో ఉండటం ఎంతో గర్వించదగ్గ విషయం అని అందుకు అనుగుణంగా తోడ్పాటు అందించిన అధికారుల అందరికి ప్రత్యేక అభినందనలు తెలుపుతూ రాబోవు స్థానిక ఎన్నికల సమయానికల్ల మిగతా సమస్యలు పరిష్కారం కావాలని ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ఆదేశించారు.

# గ్రామీణ ప్రాంతాల్లో అన్నా క్యాంటీన్ల ఏర్పాటు పేద ప్రజలకు వరం

### జిల్లా కలెక్టర్ విజయ సునీత వెల్లడి

**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం**
**పెన్ పవర్ ఏప్రిల్ 15**



గ్రామీణ ప్రాంతాల్లో అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేయడం పేద ప్రజలకు వరమని జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత అన్నారు. బుధవారం ఎర్రగొండపాలెం లో నూతన అన్నా క్యాంటీన్ ను ఎర్రగొండపాలెం తెదేపా ఇన్చార్జి ఎరిక్షన్ బాబు, కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహ రెడ్డి లతో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో 62 అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేయడం శుభ పరిణామం అన్నారు. క్యాంటీన్ల నిర్వహకులు శుభ్రత, నాణ్యతను పాటించాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు మొత్తం 8. 89 కోట్ల మంది అన్నా క్యాంటీన్లలో భోజనం చేసినట్లు వివరించారు.



అన్నా క్యాంటీన్లో భోజనం చేసే ప్రజలు వారి అభిప్రాయాలు తెలియజేయాలని కోరారు. అదేవిధంగా ఈ నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఎర్రగొండపాలెం తెదేపా ఇన్చార్జి ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ చెప్పిన మాట ప్రకారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్కాపురం జిల్లా కల ను నెరవేర్చాడన్నారు. త్వరలోనే వెలిగొండ ప్రాజెక్టును సైతం పూర్తి చేసి ఉమ్మడి ప్రకాశం జిల్లా వాసుల కలను నెరవేర్చేందుకు తమ ప్రభుత్వం ముందుకు వెళుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం ఆర్డీవో ప్రభాకర్, ఎర్రగొండపాలెం తాసిల్దార్ మంజునాథరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసులు, ఇతర తెదేపా నాయకులు పాల్గొన్నారు.

## రాచర్ల మండలం పార్టీ అధ్యక్షుడుకి మాతృ వియోగం నివాళులు అర్పించిన ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి



**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 15**

రాచర్ల మండలం తెలుగు దేశం రాచర్ల పార్టీ అధ్యక్షుడు కటిక యోగానంద్ తల్లి కటిక రంగ లక్ష్మమ్మ (రిటైర్డ్ టీచర్) అనారోగ్యం కారణంగా నేడు తెల్లవారుజామున మరణించిన విషయం తేలుకున్న ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి వారి నివాసానికి వెళ్లి పూల మాలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కుటుంబ పెద్ద గా తల్లి ని కోల్పోవడం దురదృష్టం అని దైర్యశీగ ఉండాలి అని యోగానంద్ కు కుటుంబ సభ్యులకు ఓదార్చారు కార్యక్రమంలో నంది శ్రీనివాసులు, గోడి ఓబుల్ రెడ్డి , అంబవరం శ్రీనివాస రెడ్డి , దుత్తా బాల ఈశ్వరయ్య, గోపిరెడ్డి జీవనేశ్వర్ రెడ్డి, అబ్బు ఒబయ్య , నియోజకవర్గ నాయకులు, మండల నాయకులు , గ్రామస్తులు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## అద్దంకి మనోహర్ ను పరామర్శించిన దారపనేని



**పామూరు, పెన్ పవర్, ఏప్రిల్ 15**

మండలం తూర్పు కోడిగుడ్లపాడు గ్రామపంచాయతీ పరిధిలోని పోతవరం గ్రామానికి చెందిన అద్దంకి మల్లికార్జున కుమారుడు అద్దంకి మనోహర్ ఇటీవల మార్కాపురం దగ్గర జరిగిన హరికృష్ణ ట్రావెల్స్ లో హైదరాబాదు నుంచి పామూరు వస్తుండగా జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో గాయపడి, మెరుగైన చికిత్స కోసం ఒంగోలులోని కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొంది సంపూర్ణ ఆరోగ్యంతో స్వగ్రామానికి వచ్చిన అద్దంకి మనోహర్ ను బుధవారం కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ప్రమాదంలో మనోహర్ ధైర్యసాహసాల తో అద్దాలను పగలగొట్టి బస్సు నుండి క్రిందకు దూకటం వలన పెను ప్రమాదం తప్పిందని దారపనేని పేర్కొన్నారు.తూర్పు కోడిగుడ్లపాడు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దారపనేని రాజేంద్రప్రసాద్, అద్దంకి మాల్యాద్రి పరామర్శించిన వారిలో ఉన్నారు.

## నూతన విగ్రహ ప్రతిష్టా మహోత్సవనికి దద్దాలకు ఆహ్వానిస్తున్న గ్రామస్తులు..

**నూతన విగ్రహ ప్రతిష్టా మహోత్సవంలో పాల్గొనాలని దద్దాలకు ఆహ్వానించిన గ్రామస్తులు..**



**పామూరు, పెన్ పవర్, ఏప్రిల్ 15**

మండలంలోని దూబగుంట పంచాయతీ కొత్తపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ కోదండ రామాలయం ఈ నెల 23వ తేది గురువారం శ్రీమత్ గణపతి సహిత, శ్రీ లక్ష్మీదేవి సహిత,సీతా లక్ష్మణ హనుమత్ సమేత శ్రీ రామచంద్రస్వామి నూతన విగ్రహ ప్రతిష్టా మహోత్సవం సందర్భంగా బుధవారం కనిగిరి నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ ను ఆయన నివాసంలో కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రిక అందజేసి, ఆహ్వానించారు. శ్రీకంఠం వెంకట రమేష్ బాబు, రేగలగడ్డ నాగరాజు, కొప్పోలు సంజీవరెడ్డి, కోటపాటి హజరత్ రెడ్డి, చింతలపూడి మల్లికార్జున్ రెడ్డి, కోటపాటి రామకృష్ణ రెడ్డి, మితికాల బాలకృష్ణ తదితరులు ఆహ్వానించిన వారిలో ఉన్నారు.

## భార్యను రోకలి బండతో బాది హత్య చేసిన భర్త అరెస్టు

**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 15**

9.4.26 న గిద్దలూరు ఏబీఎమ్ పాలెం లో ఏప్రిల్ 9న దాసరి ప్రేమ కుమారి భర్త దాసరి గంగరాజు అనుమానంతో రొకలిబండతో తల పై బాది హత్య చేసిన సంఘటన తెల్సిందే భార్యను మానవత్వం మార్చి భర్త దాసరి గంగరాజు అతి కిరాతకంగా చంపిన కేసులో ముద్దాయిగా ఉన్న గంగరాజును బుధవారం అతని ఇంటి దగ్గర అరెస్ట్ చేశారు. అతను వద్ద నుండి చంపడానికి ఉపయోగించినా రోకలి బండను స్వాధీనం చేసుకున్నామని అర్బన్ సీఐ కె. సురేష్ తెలిపారు.



# పొదుపు సంఘాలు చిన్న తరహా పరిశ్రమలు స్థాపించి అధిక లాభాలు పొందాలి

## మార్కాపురం జిల్లా ఏజీఎం బుల్లయ్య

**అర్ధవీడు, పెన్ పవర్, ఏప్రిల్ 15**





పొదుపు సంఘాలు చిన్న తరహా పరిశ్రమలు స్థాపించి అధిక లాభాలు పొందాలని మార్కాపురం జిల్లా ఏజీఎం బుల్లయ్య అన్నారు. బుధవారం అర్ధవీడు మండల మహిళా సమైక్య కార్యాలయం నందు వివోఏలు, ఎంఎస్ ఈసిలకు చిన్న తరహా పరిశ్రమల స్థాపన, జీవనోపాదుల మెరుగు వంటి వాటిపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2026 - 27 ఆర్థిక సంవత్సరంలో ఋణాలు అడిగిన మహిళల్లో కనీసం 50 శాతం మహిళలు జీవనోపాధులు ఏర్పాటు చేసుకునే విధంగా, గ్రామ సంఘంలో కనీసం 20 మంది మహిళలు ఎంటర్ ప్రైజెస్ స్థాపించే విధంగా ప్రణాళిక తయారు చేసుకోవాలన్నారు. సంఘ సభ్యులే వారి కుటుంబ అవసరాలకు మరియు జీవనోపాధులు, ఎంటర్ ప్రైజెస్ స్థాపన కొరకు కావలసిన ఋణ ప్రణాళిక తయారు చేసుకోవడం తద్వారా అవసరమగు సమయములో ఋణాలను పొందడం జరుగుతుందన్నారు. గ్రామీణ పొదుపు సంఘాల మహిళలు తాము తీసుకున్న ఋణాలను జీవనోపాధుల కార్యక్రమాలపై పెట్టుబడి పెట్టి అధిక మొత్తంలో ఆదాయం పొందెటట్లు చేయాలని కోరారు. ఈ నారి, సి.ఆర్.పిలుగా గుర్తించిన చురుకైన మహిళలకు శిక్షణ ఇవ్వాలని తెలిపారు. సభ్యురాలికి అవసరమైన ఋణాన్ని ఏ మార్గం ద్వారా అంటే ఎస్.హెచ్.జి బ్యాంకు ఋణం, స్త్రీ నిధి, ఉన్నతి, సి.ఐ.ఎఫ్., వి.ఆర్.ఎఫ్., ఎస్.వి.ఇ.పి., ఓ.ఎస్.ఎఫ్., కమ్యూనిటీ ఎంటర్ ప్రైజ్ ఫండ్, పి.ఎం.ఎఫ్.ఎం.ఇ.. పి.ఎం.ఇ.జి.పి లేదా ఇతర బ్యాంకు ఋణం వంటివి అందచేయడానికి అవకాశం ఉందో, ఆ విషయాన్ని తప్పని సరిగా యాప్ లో నమోదు చేయటం ద్వారా, స్పష్టమైన ఋణ ప్రణాళిక రూపొందించాలని పేర్కొన్నారు. జీవనోపాధుల కార్యక్రమాలను విస్తృత పరచడానికి పొదుపులు మరియు అప్పులను సమర్థవంతంగా వినియోగించడంలో పొదుపు మహిళా సభ్యుల యొక్క సామర్థ్యాలను పెంపొందించి నట్లయితే జీవనోపాదులు మెరుగుపడతాయని అన్నారు. ప్రణాళికల రూపకల్పన ప్రక్రియలో అన్ని స్థాయిలో కమ్యూనిటీ సంస్థల ప్రతినిధులను అనగా జిల్లా, మండల, గ్రామైక్య సంఘ కార్యవర్గ సభ్యులను భాగస్వాములను చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం రమేష్, ఎల్ సి రంగనాయకులు, శ్రీనిధి మేనేజర్ రాజేశ్వరి, సిసిలు గురువయ్య, శారద, అకౌంటెంట్ శ్రీదేవి, ఎమ్మెస్ సిబ్బంది, వివోఏలు తదితరులు పాల్గొన్నారు.

# ఒక తరాన్ని తీర్చిదిద్దిన తొలితరం ఉపాధ్యాయిని కటికె రంగ లక్ష్మమ్మ కన్నీటి వీడ్కోలు

**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 15**




స్త్రీ విద్య అంటేనే అరుదైన కాలంలో, అక్షరాన్నే ఆయుధంగా చేసుకుని, వేలాది మంది విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపిన మహోన్నత వ్యక్తిత్వం కటికె రంగ లక్ష్మమ్మది. నేడు ఆమె భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆమె నేర్పిన విద్యాబుద్ధులు, ఆమె తీర్చిదిద్దిన పౌరుల రూపంలో ఆమె సదా జీవించే ఉంటారని పలువురు నివాళులు అర్పిస్తున్నారు కటికె రంగ లక్ష్మమ్మ ది ఆదర్శప్రాయమైన జీవిత ప్రయాణం 1947 డిసెంబర్ 10న గౌతవరం గ్రామంలో జక్కా చిన్న బాల రంగయ్య, బాలమ్మ దంపతులకు జన్మించిన రంగ లక్ష్మమ్మ , ఆ కాలంలోనే ఇంటర్మీడియట్ పూర్తి చేసి, టీచర్ ట్రైనింగ్ పొంది ఉపాధ్యాయ వృత్తిని చేపట్టారు. గౌతవరం గ్రామస్థుడైన శ్రీ కటికె పెద్ద యోగయ్య పీటీ ని వివాహమాడిన ఆమె, అటు సంసారాన్ని, ఇటు వృత్తిని ఎంతో సమర్థవంతంగా నిర్వహించి అందరికీ ఆదర్శంగా నిలిచారు.విజ్ఞాన వృక్షం - ఉపాధ్యాయుల కుటుంబం రంగ లక్ష్మమ్మ గొప్పతనం ఆమె పిల్లల ఎదుగుదలలో కనిపిస్తుంది. సమాజానికి అత్యధికంగా ఉపాధ్యాయులను అందించిన ఘనత ఈ కుటుంబానికే దక్కుతుందని పలువురు ఆమెసేవలను కొనియాడుతున్నారు. పెద్ద కుమారుడు పాండురంగనాయకులు (ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్) రెండవ కుమారుడు కటికె యోగానంద్ (డైరెక్టర్, రాష్ట్ర గ్రీన్ ఁ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ డైరెక్టర్) చిన్న కుమారుడు యోగేశ్వరరావు (ఉపాధ్యాయులు) కుమార్తెలు: పద్మజ, శైలజ, ఉమారాణి (ముగ్గురూ ఉపాధ్యాయులే) కోడళ్ళు, అల్లుళ్లు: వీరందరూ కూడా విద్యా రంగంలోనే స్థిరపడటం విశేషం. సమాజానికి దిక్సూచి మన ప్రాంతంలో ఎంతోమంది యువతకు కెరీర్ గైడెన్స్ అందించి, వారిని ఉన్నత ఉద్యోగాల వైపు నడిపించడంలో ఈ కుటుంబం చేసిన సేవలు అనన్యసామాన్యం. మృధుస్వభావిగా, నిగర్వి గా అందరి గౌరవాన్ని పొందిన రంగ లక్ష్మమ్మ నేడు పరమపదించడం ఈ ప్రాంతానికి తీరని నష్టం. ప్రగాఢ సానుభూతి ఉపాధ్యాయ లోకానికి గర్వకారణంగా నిలిచిన స్వర్గీయ కటికె రంగ లక్ష్మమ్మ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని పలువురు నాయకులు , గ్రామస్తులు ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు మన ప్రాంత ప్రజల తరపున ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నారు.

# రాష్ట్రస్థాయిలో ఇంటర్ ఫలితాల్లో ఫస్ట్ ర్యాంక్ సాధించిన వివేకానంద విద్యార్థిని

**పొదిలి, పెన్ పవర్, ఏప్రిల్ 15**



రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో పొదిలి వివేకానందకు అరుదైన గౌరవం దక్కింది. ఆ కళాశాలకు చెందిన సీనియర్ ఇంటర్ విద్యార్థిని తాహెరా ఫాతిమా 1000 మార్కులకు గాను 993 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా పొదిలి వివేకానంద విద్యాసంస్థల అధినేత వై వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో తమ కళాశాలకు చెందిన విద్యార్థిని ప్రథమ ర్యాంకు సాధించడం తమకు ఎంతో సంతోషదాయకమన్నారు. కళాశాల యాజమాన్యంతో పాటు ప్రిన్సిపాల్, అధ్యాపకుల కృషి వల్లనే తమ విద్యాసంస్థకు ఇటువంటి అరుదైన గౌరవం దక్కిందని వెంకటేశ్వరరావు తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. క్రమశిక్షణతో కూడిన విద్యను అందించడమే ధ్యేయంగా తమ విద్యాసంస్థ అహర్నిశలు కృషి చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. విద్యార్థులకు విద్యాపరంగా ఎంతో సౌలభ్యంగా ఉండేందుకు డిజిటల్ విద్యా విధానాన్ని తమ విద్యాసంస్థ ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. అనంతరం కళాశాలలో ఏర్పాటుచేసిన ప్రత్యేకమైన కేక్ ను వెంకటేశ్వరరావు కట్ చేసి ఫస్ట్ ర్యాంక్ సాధించిన తాహెరా ఫాతిమా కు తినిపించి, ప్రత్యేకంగా అభినందించారు. అలాగే తాహిరా ఫాతిమా తల్లిదండ్రులను కూడా వెంకటేశ్వరరావు అభినందించారు. ఇంటర్మీడియట్ ఫలితాల్లో తమ కళాశాలకు ర్యాంకుల పంట లభించిందన్నారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీ గ్రూపులో తమ కళాశాలకు చెందిన బి నందిని అనే విద్యార్థిని వెయ్యి మార్కులకు గాను 988 మార్కులు సాధించడం జరిగిందన్నారు. అలాగే జూనియర్ ఇంటర్ ఎంపీసీ గ్రూపులో తమ కళాశాల కు చెందిన సయ్యద్ కైరునిస బేగం 470 మార్కులకు గాను 464 మార్కులు సాధించి తమ కళాశాలకు పేరు ప్రతిష్టలు తీసుకుని రావడం జరిగిందని వెంకటేశ్వరరావు వివరించారు. అలాగే జూనియర్ ఇంటర్ బైపీసీ విభాగంలో బి లక్ష్మీ ప్రసన్న అనే విద్యార్థిని 455 మార్కులకు గాను 450 మార్కులు సాధించడం జరిగిందని ఆయన చెప్పారు. తమ అధ్యాపకుల కృషి తో పాటు విద్యార్థుల క్రమశిక్షణ అకుంఠిత దీక్ష వల్ల తమ కళాశాలకు రాష్ట్రస్థాయిలో గుర్తింపు లభించిందని వెంకటేశ్వరరావు సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శరవేగంగా వెలిగొండ పనులు త్వరలో ప్రాజెక్టు పూర్తి

## బిజెపి రాష్ట్ర మీడియా ప్రతినిధి డా. ఏలూరి రామచంద్రారెడ్డి.

**పెద్ద దోర్నాల పెన్ పవర్ ఏప్రిల్ 15**



ఉమ్మడి ప్రకాశం జిల్లా తో పాటు నెల్లూరు, కడప జిల్లాలకు వరప్రదాయని అయిన శ్రీ పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టును కూటమి ప్రభుత్వం శరవేగంగా పూర్తి చేయడానికి కట్టుబడి ఉందని బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి తెలిపారు. ప్రాజెక్టు పనుల పురోగతిని పర్యవేక్షించేందుకు రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు ప్రతి రెండు నెలలకోసారి వెలిగొండ ప్రాజెక్టు టన్నెళ్లను సందర్శిస్తూ, పనులు జరుగుతున్న తీరును సమీక్షిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా ప్రాజెక్టును సందర్శించి, పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు గుర్తు చేశారు. ఈ ప్రాంత అభివృద్ధి పట్ల కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని, అందులో భాగంగానే మార్కాపురాన్ని జిల్లాగా ఏర్పాటు చేయడం, అలాగే వెలిగొండ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయడం ప్రభుత్వం పనితీరుకు నిదర్శనమని అన్నారు. ప్రాజెక్టు నిర్మాణంలో కీలకమైన ఆర్ ఁ ఆర్ (రీహాబిలిటేషన్ అండ్ రీసెటిల్‌మెంట్) ప్యాకేజీని కూటమి ప్రభుత్వం త్వరలో ప్రకటించే అవకాశం ఉందని వెల్లడించారు. ఈ ప్రాజెక్టు పూర్తయిన తరువాత ఈ ప్రాంతం సస్యశ్యామలం అవుతుందని, తాగునీటి సమస్య కూడా పూర్తిగా తొలగిపోతుందని డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి స్పష్టం చేశారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తి కావడం ద్వారా 4.32 లక్షల ఎకరాలకు సాగు నీరు అందుతుందని, తద్వారా పంటల ఉత్పత్తి పెరిగి, రైతుల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని బిజెపి రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రా రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఇంటర్ ఫలితాల్లో వీరి శెట్టి కళాశాల విద్యార్థుల ఘనవిజయం



**పొదిలి, పెన్ పవర్, ఏప్రిల్ 15**

రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో పొదిలి వీరిశెట్టి జూనియర్ కళాశాల విద్యార్థులు ఘన విజయం సాధించారు. ఆ కళాశాల విద్యార్థులు సంచలన మార్కులతో తమ ప్రతిభను చాటారు. కళాశాలకు చెందిన కే లక్ష్మీ శైలజ సీనియర్ ఇంటర్ పరీక్ష ఫలితాల్లో 1000 మార్కులకు గాను 988 మార్కులు సాధించి, కళాశాలకు పేరు ప్రతిష్టలు తీసుకుని వచ్చారు. అలాగే ఫస్ట్ ఇయర్ విభాగంలో కూడా కళాశాలకు చెందిన విద్యార్థులు కూడా అత్యధిక మార్కులు సాధించారు. అత్యధిక మార్కులు సాధించి కళాశాలకు మంచి పేరు తీసుకుని వచ్చిన విద్యార్థులకు వీరిశెట్టి విద్యాసంస్థల కరస్పాండెంట్ మద్దుల శ్రీనివాసులు, కళాశాల డైరెక్టర్ కృష్ణంరాజు, ఇన్చార్జి వెంకటేశ్వర్లు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పి రవి తోపాటు అధ్యాపకులు, సిబ్బంది తదితరులు ప్రత్యేకంగా అభినందించారు.

## మార్కాపురం జిల్లా విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులుగా గోటికె ప్రమాణ స్వీకారం



**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 15**

మార్కాపురం జిల్లా విశ్రాంత ఉద్యోగ సంఘ అధ్యక్షులుగా గిద్దలూరు విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు గోటికె రవీంద్రనాధ రెడ్డి బుధవారం ప్రమాణ స్వీకారం మార్కాపురంలో చేశారు ప్రధానకార్య దర్శిగా డి. రామి రెడ్డి నియమించబడ్డారు. వీరుకాక ఇద్దరూ ఆర్గనైజింగ్ సెక్రటరీలు నలుగురు సెక్రటరీలు, నలుగురు ఉపాధ్యక్షులు. కోశాధికారి ,ఇద్దరూ అసోసియేటెడ్ ప్రెసిడెంట్ గా నియమించబడ్డారు.జిల్లా ప్రథమ అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు రవీంద్రనాథ్ రెడ్డిఅన్ని యూనిట్ల సభ్యులకు కృతజ్ఞతలు, ధన్యవాదములు తెలిపారు.

## రాచర్ల రైల్వే గేటులో గ్రీన్ షేడ్ నెట్ ఏర్పాటు

**కమీషనర్ రమణ బాబు**




**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 15**

రాచర్ల రైల్వే గేట్లో బుధవారం గ్రీన్ నెట్ షెడ్ ఏర్పాటుచేశారు. వేసవికాలంలో పెరిగే ఉష్ణోగ్రతల నుండి వాహనదారులకు, పాదచారులకు, చిరు వ్యాపారులకు ఉపశమనం కలిగించడం. కోసం ఈ గ్రీన్ నెట్ షెడ్ ఏర్పాటు చేసినట్లు కమీషనర్ రమణ బాబు తెలిపారు. ఈ నెట్లు సూర్యరశ్మి తీవ్రతను దాదాపు 50 శాతం నుండి 90 శాతం వరకు తగ్గించి, నీడ ఉన్న చోట ఉష్ణోగ్రతను 5-8 డిగ్రీల వరకు తగ్గించగలవన్నారు ఈ ఏర్పాటు వల్ల ట్రాఫిక్ సిగ్నల్ వద్ద ఉపశమనం: ఎండలో సిగ్నల్ పడినప్పుడు వాహనాలపై వేచి ఉండే వారికి వడదెబ్బ తగలకుండా ఇది రక్షణగా ఉంటుందని. వడగాల్పుల నివారణ, గాలిలోని వేడిని నేరుగా తగలకుండా ఆపడం వల్ల డీహైడ్రేషన్ ముప్పు తగ్గుతుందన్నారు. ముఖ్యంగా వృద్ధులు, పిల్లలకు ప్రయాణ సమయంలో ఇది ఎంతో మేలు చేస్తుందని కమీషనర్ రమణ బాబు తెలిపారు.

# ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో సత్తా చాటిన కొమరోలు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు

## ఎంపీసీలో964 మార్కులు సాధించి మండల టాపర్గా నిలిచిన కదం భువర్షిని.


















**కొమరోలు పెన్ పవర్ ఏప్రిల్ 15**

ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో కొమరోలు లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తా చాటి మండల స్థాయి ర్యాంకులు సాధించి కళాశాలకు మంచి పేరు ప్రఖ్యాతులు సాధించి పెట్టారని ఆ కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్ తో పాటు అధ్యాపకులు హర్షం వ్యక్తం చేశారు. గత మార్చిలో జరిగిన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు కొమరోలు లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన మొదటి సంవత్సరం విద్యార్థులు 61 మంది పరీక్షలు రాయగా, వారిలో 26 మంది ఉత్తీర్ణులై కళాశాలకు 29% ఉత్తీర్ణత సాధించిపెట్టారని, ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 92 మంది విద్యార్థులు హాజరుకాగా వారిలో 32 మంది ఉత్తీర్ణులై కళాశాలకు 35% ఉత్తీర్ణత సాధించి పెట్టారని ప్రిన్సిపాల్ ప్రభాకర్ తెలిపారు. కాగా ద్వితీయ సంవత్సరం పరీక్ష ఫలితాలలో ఎంపీసీ గ్రూపులో కదం భువర్షిని 1000 మార్కులకు 964 మార్కులు సాధించి మండల టాపర్ గా నిలిచి కళాశాలకు మంచి పేరు ప్రఖ్యాతులు సాధించిపెట్టిందని ఆయన తెలిపారు. బైపీసీలో గుర్రం బెవుల జోయెష్ 946 మార్కులు ,బందెల ప్రకాష్ రావు సీ ఈ సీ గ్రూపులో 883 మార్కులు సాధించాలని ఆయన తెలిపారు. ఇక మొదటి సంవత్సరం పరీక్ష ఫలితాలలో ఎంపీసీ గ్రూపులో పోతుగంటి కరిష్మా బేగం 470 మార్కులకు 450 మార్కులు సాధించిందని, బైపిసి గ్రూపులో రాయపాటి మౌనిక 455 మార్కులకు 439 మార్కులు, సీఈసీ గ్రూపులో సీధర్ల విక్టర్500 మార్కులకు 315 మార్కులు, హెచ్ఈసి గ్రూపులో గుర్రం దాని మోజెస్400 మార్కులకు 346 సాధించారని ఆయన తెలిపారు .ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షా ఫలితాలలో తమ కళాశాలకు చెందిన కదం భు వర్షిని మండల స్థాయి ర్యాంకు సాధించడం తమకు గర్వకారణంగా ఉన్నదని ఆయన పేర్కొన్నారు . అత్యుత్తమ మార్కులు సాధించి కళాశాలకు పేరు ప్రఖ్యాతులు సాధించిపెట్టిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ ప్రభాకర్, అధ్యాపకులు బోధ నేతర సిబ్బంది అభినందించారు.

## నూతన విగ్రహ ప్రతిష్టా మహోత్సవనికి దద్దాలకు ఆహ్వానిస్తున్న గ్రామస్తులు..

### నూతన విగ్రహ ప్రతిష్టా మహోత్సవంలో పాల్గొనాలని దద్దాలకు ఆహ్వానించిన గ్రామస్తులు..





**పామూరు, పెన్ పవర్, ఏప్రిల్ 15**

మండలంలోని దూబగుంట పంచాయతీ కొత్తపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ కోదండ రామాలయం ఈ నెల 23వ తేది గురువారం శ్రీమత్ గణపతి సహిత, శ్రీ లక్ష్మీదేవి సహిత,సీతా లక్ష్మణ హనుమత్ సమేత శ్రీ రామచంద్రస్వామి నూతన విగ్రహ ప్రతిష్టా మహోత్సవం సందర్భంగా బుధవారం కనిగిరి నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ ను ఆయన నివాసంలో కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రిక అందజేసి, ఆహ్వానించారు. శ్రీకంఠం వెంకట రమేష్ బాబు, రేగలగడ్డ నాగరాజు, కొప్పోలు సంజీవరెడ్డి, కోటపాటి హజరత్ రెడ్డి, చింతలపూడి మల్లికార్జున్ రెడ్డి, కోటపాటి రామకృష్ణ రెడ్డి, మితికాల బాలకృష్ణ తదితరులు ఆహ్వానించిన వారిలో ఉన్నారు.

## ఇందిరా ఇంజనీరింగ్ కళాశాలలో క్యాంపస్ డ్రైవ్



**మార్కాపురం పెన్ పవర్ ఏప్రిల్ 15**

స్థానిక ఇందిరా ఇంజనీరింగ్ కళాశాలలో ప్రముఖ సంస్థలైన టాటా ఎలక్ట్రానిక్స్, లాజిక్ వైల్ కంపెనీ ఆధ్వర్యంలో క్యాంపస్ డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టాటా ఎలక్ట్రానిక్స్ నుండి ఎన్. రామకృష్ణ (సి.పి టాలెంట్ ఆక్విజిషన్ హెడ్, ఆంధ్రప్రదేశ్), లాజిక్ వైల్ కంపెనీ ఫౌండర్ అండ్ సీఈఓ కె.వి. శ్రీనివాస్ హాజరై విద్యార్థులతో పరస్పర చర్యలు నిర్వహించారు. ఈ క్యాంపస్ డ్రైవ్ ద్వారా మొత్తం 18 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ వెన్నా హనుమా రెడ్డి , డైరెక్టర్ డా. పి. శంకర్ బాబు , ప్రిన్సిపాల్ డా. చి. శ్రీధర్, వైస్ ప్రిన్సిపాల్ డా. బి. బాల సుబ్బన్న , అకాడమిక్ అడ్మినిస్ట్రేషన్ డీన్ పి. శివకుమార్ , అకాడమిక్ డీన్ డా. పి. చంద్రరేఖ విద్యార్థులను అభినందించారు.

## మేదరమెట్ల పంచాయతీ ఓటర్ల ముసాయిదా జాబితా విడుదల




**అద్దంకి ఆర్.సి(పెన్ పవర్) ఏప్రిల్ 15**

కోరిశపాడు మండలం, మేదరమెట్ల పంచాయతీకి సంబంధించి ఓటర్ల ముసాయిదా జాబితాను పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్ (పీడీఓ) లక్ష్మీకాంత్ బుధవారం అధికారికంగా విడుదల చేశారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు, సవరణల ప్రక్రియలో భాగంగా ఈ ముసాయిదాను సిద్ధం చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామంలోని ఓటర్ల సౌకర్యార్థం జాబితా ప్రతులను స్థానిక పోస్ట్ ఆఫీస్ మరియు గ్రామ సచివాలయంలో అందుబాటులో ఉంచినట్లు వెల్లడించారు. గ్రామస్తులు ఎవరైనా కార్యాలయ పనివేళల్లో వచ్చి తమ పేర్లు జాబితాలో ఉన్నాయో లేదో స్వయంగా పరిశీలించుకోవచ్చని సూచించారు. కొత్తగా ఓటు హక్కు నమోదు చేసుకున్న వారు, అలాగే చిరునామా మార్పులు చేసుకున్న వారు తమ వివరాలను ఒకసారి సరిచూసుకోవాలని కోరారు. అర్హత ఉండి కూడా జాబితాలో పేర్లు లేని వారు లేదా ఇతరత్రా అభ్యంతరాలు ఉన్న వారు వెంటనే సంబంధిత అధికారులను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకుని, ఈ ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలని పీడీఓ లక్ష్మీకాంత్ గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ఇంటర్మీడియట్ లో సత్తా చాటిన అర్ధవీడు ప్రభుత్వ జూనియర్ కళాశాల







**అర్ధవీడు, పెన్ పవర్, ఏప్రిల్ 15**

ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నందు అర్ధవీడు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఉత్తమ ఫలితాలను సాధించి తన సత్తా చాటింది. ఎంపీసీ గ్రూపు నందు 1000 మార్కుల గాను షేక్ నఫీషా 970, షేక్ ముబీనా 945, ఎస్ శ్రీలత 940 మార్కులతో విజయం సాధించారు. అలాగే బైపీసీ నందు 959 మార్కులతో మంకు సుజిత, సంద్ర రాజ అనూష 957, కేవి దివ్య 955, అలాగే హెచ్ఈసి గ్రూపు నందు దూదేకుల జమాల్బి 875 మార్కులు, అంబటిదాసు త్రిష 765 మార్కులు, సీఈసీ నందు ఎం అంకయ్య 610, ఓఎస్ నందు ఎం జునేద్ బేగ్ 866, షేక్ మన్సూర్ 779, జి రవితేజ 721 మార్కులతో ఉత్తమ ఫలితాలు సాధించారు. అలాగే ఎంపిసి మొదటి సంవత్సరం నందు టి రాజశేఖర్ 399, జి చంద్రకళ 390, షేక్ సుహాన 385, బైపీసీ నందు షేక్ ముస్కాన్ 365, హెచ్ ఈసి నందు బాల ప్రసాద్ 383, ఆర్యపాటి భారతి 357, ఓఎస్ నందు పి ప్రవీణ్ 436, ఎస్ అభినయ రాజు 417, షేక్ నాగూర్ బి 411 మార్కులతో విజయం సాధించారు. తమ విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్, లెక్చరర్స్ సిబ్బంది వారికి అభినందనలు తెలిపారు.

## గిద్దలూరులో జనగణన శిక్షణ ప్రారంభం

### ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లకు అవగాహన




**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 15**

దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జనగణ కార్యక్రమంలో భాగంగా బుధవారం గిద్దలూరు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లకు మొదటి బ్యాచ్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఇన్చార్జ్ ఆఫీసర్ ఆంజనేయ రెడ్డి, అదనపు చార్జ్ ఆఫీసర్ ఎంపీడీవో సీతారామయ్య ప్రారంభించారు. మూడు రోజుల పాటు జరిగే ఈ శిక్షణలో భాగంగా మొదటి రోజు ఫీల్డ్ ట్రైనర్లు ఎం. బాల గురవయ్య, సి. రామచంద్రారెడ్డి జనగణన సర్వే నిర్వహణ విధానంపై ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లకు వివరంగా అవగాహన కల్పించారు. ప్రతి ఇంటిని సందర్శించి, గృహ యజమానులకు నమోదు చేయవలసిన అంశాలను స్పష్టంగా తెలియజేయాలని సూచించారు. జనగణనలో ప్రతి వివరాన్ని జాగ్రత్తగా నమోదు చేయడం అత్యంత ముఖ్యమని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు, చార్జ్ ఆఫీసర్ ఎం. ఆంజనేయ రెడ్డి, ఎంపీడీవో సీతారామయ్య, ఏఎస్ఓ ఎండి ఫరీదా సుల్తానా బేగం, ఆర్. భాస్కరరావు, ఫీల్డ్ ట్రైనర్లు బాల గురవయ్య, రామచంద్రారెడ్డి, ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# 18న మార్కాపురంలో ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా

**సి ఎస్ పురం, పెన్ పవర్ ఏప్రిల్ 15**

30% మధ్యంతర భృతి ప్రకటించి , పి ఆర్ సి కమిటీ ఏర్పాటు చేయాలని , పెండింగ్ లో ఉన్న 43 ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికై ఏపీటీఎఫ్ ఆధ్వర్యం లో ఈ నెల 18 న మార్కాపురం లో జరగనున్న ధర్నా కార్యక్రమంలో వందలాది ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని ఏపీటీఎఫ్ సి యస్ పురం మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తోట శ్రీనివాసులు,జె ఎస్ ఆనంద్ బాబు, జిల్లా కార్యదర్శి జి రామక్రిష్ణ పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగులు, ఉపాధ్యాయులు ప్రస్తుతం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పెరుగుతున్న ధరలు, జీవన వ్యయం నేపథ్యంలో తక్షణం మధ్యంతర భృతి ప్రకటించడం అత్యవసరమని పేర్కొన్నారు. ప్రభుత్వం ఈ అంశంపై ఆలస్యం చేయకుండా వెంటనే నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. 2022 నుండి పెండింగ్లో ఉన్న డీఏ బకాయిలు సరెండర్ లీవు బకాయిలు చెల్లించాలని, ప్రమోషన్లు, బదిలీలు తదితర ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలను కూడా ప్రభుత్వం పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. పాఠశాలల్లో ఖాళీగా ఉన్న పోస్టులకు తక్షణమే నియామకాలు చేపట్టాలని, ప్రభుత్వ పాఠశాలల్లో తెలుగు మీడియం కొనసాగించాలని, హై స్కూల్ల నుంచి ప్రాథమిక తరగతులను విడదీయాలని డిమాండ్ చేశారు. సిపిఎస్ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని, 2003 డీఎస్సీ వారికి వెంటనే పాత పెన్షన్ విధానాన్ని వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. కేజీబీవీ లలో పనిచేస్తున్న వారికి ఎంటిఎస్ విధానాన్ని వర్తింపజేయాలని, ఎంటిఎస్ టీచర్లందరిని రెగ్యులర్ చేయాలని కూడా వారు ప్రభుత్వాన్ని కోరారు.ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం తలపెట్టిన జిల్లా స్థాయి ధర్నా కార్యక్రమం మార్కాపురం లో 18 వ తేది జరుగుతుందని, ఉపాధ్యాయులు విరివిగా పాల్గొని విజయవంతం చేయాలని తెలియ చేశారు. టెట్ నుండి ఇన్ సర్వీస్ టీచర్లను మినహాయించాలని, ఐదు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న కారుణ్య నియామకాలు చేపట్టాలని, ఉపాధ్యాయులపై యాప్ ల భారాన్ని తగ్గించాలని, ప్రతి ప్రాథమిక పాఠశాలకు రెండు పోస్టులు కేటాయించాలని, ఉమ్మడి సర్వీస్ రూల్స్ సమస్యను పరిష్కరించాలని, ప్రతి ఉన్నత పాఠశాలకు ప్రధానోపాధ్యాయుల పోస్ట్ మంజూరు చేయాలని, మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కరించాలని, రిటైర్ ఉద్యోగుల క్వాంటం పెన్షన్ లో సవరణలు చేయాలని, నెలవారీ పదోన్నతుల ప్రక్రియను చేపట్టాలని, 50 సంవత్సరాలు నిండిన ఉపాధ్యాయులకు డిపార్ట్మెంట్ టెస్టు నుండి మినహాయింపు ఇవ్వాలని, ఎంఈఓ ల బదిలీలు వెంటనే చేపట్టాలని, 2025లో బదిలీ అయిన ఉపాధ్యాయులందరినీ వెంటనే రిలీవ్ చేయాలని డిమాండ్ చేశారు. పై డిమాండ్ల సాధనకు శనివారం జరగనున్న మార్కాపురం జిల్లా ధర్నా కార్యక్రమంలో ఉపాధ్యాయులు విరివిగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలలో అత్యుత్తమ మార్పులు సాధించిన కొమరోలు శ్రీ ప్రగతి కళాశాల విద్యార్థులు

**బైపీసీలో 1000 మార్కులకు 977 మార్కులు సాధించి మండల టాపర్ గా నిలిచిన నఫియా భాను.**






**కొమరోలు పెన్ పవర్ ఏప్రిల్ 15**

కొమరోలు లోని శ్రీ ప్రగతి జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫస్టియర్ ,సెకండియర్ ఫలితాలలో అత్యుత్తమ మార్కులు సాధించి మండల టాపర్లుగా నిలిచి కళాశాలకు మంచి పేరు ప్రఖ్యాతులు సాధించి పెట్టారని ఆ కళాశాల ప్రిన్సిపాల్ సందీప్ రెడ్డి తెలిపారు. గత మార్చిలో జరిగిన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు శ్రీ ప్రగతి జూనియర్ కళాశాల విద్యార్థులు హాజరై పరీక్షలు రాశారు. బుధవారం వెలువడిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో ప్రగతి జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు మంచి మార్కులు సాధించారు. మొదటి సంవత్సరం ఎంపీసీ గ్రూపులో ఎస్కే సుహానా 470 మార్కులకు 460 మార్కులు సాధించి స్టేట్ ఎనిమిదవ ర్యాంకు సాధించిందని ప్రిన్సిపాల్ సందీప్ రెడ్డి తెలిపారు. ఎస్కే ముస్కాన్ 460 మార్కులు, ఎస్కే తహసీన్ 450 మార్కులు సాధించి మండల టాపర్లుగా నిలిచారని, బైపిసి గ్రూపులో బి చందన 455 ,మార్కులకు 439 మార్కులు, ఈ వెంకట్ లక్ష్మి 437 మార్కులు, ఎస్కే సమీరా 436 మార్కులు సాధించి మండల టాపర్లుగా నిలిచారని ఆయన చెప్పారు. ద్వితీయ సంవత్సరం బైపిసి గ్రూపులో పి నఫియా భాను 1000 మార్కులకు 977 మార్కులు సాధించి మండల టాపర్గా నిలిచిందని ఆయన పేర్కొన్నారు .ఏ లిఖిత 968 మార్కులు పి.మౌలాభి 968 మార్కులు సాధించి మండల టాపర్లుగా నిలిచారని ఆయన వివరించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ గ్రూపులో ఏ లాస్య 1000 మార్కులకు 954 మార్కులు, పిరూప లక్ష్మి 942 మార్కులు, ఎస్ సాయి తన్మయి 942 మార్కులు సాధించి మండల టాపర్లుగా నిలిచారని ఆయన తెలిపారు. ఈ ఏడాది తమ కళాశాలకు మొదటి సంవత్సరంలో 62 శాతం, ద్వితీయ సంవత్సరంలో 55% ఉత్తీర్ణతా లభించిందని అంటూ అత్యుత్తమ మార్కులు సాధించి కళాశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు సాధించిపెట్టిన విద్యార్థులను, విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందించి, అత్యుత్తమ మార్కులు సాధించుటకు కృషిచేసిన అధ్యాపకులను ఆయన అభినందించారు.

## జన గణనకు సిబ్బంది సిద్ధం కావాలి

**పొదిలి మున్సిపల్ కమిషనర్ మారుతి రావు**



**పొదిలి, పెన్ పవర్, ఏప్రిల్ 15**

వచ్చేనెల ఒకటో తేదీ నుండి ప్రారంభం కానున్న జనగణన కార్యక్రమానికి సిబ్బంది సిద్ధంగా ఉండాలని పొదిలి మున్సిపల్ కమిషనర్ ఏ మారుతి రావు చెప్పారు. బుధవారం నాడు నగర పంచాయతీ పరిధిలోని సచివాలయ, రెవెన్యూ సిబ్బందికి ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మునిసిపల్ కమిషనర్ మారుతి రావు మాట్లాడుతూ సిబ్బందికి పలు సలహాలు సూచనలు అందించారు. శిక్షణ కార్యక్రమాన్ని రెండు విడతలుగా నిర్వహిస్తామని, మొదటి విడత కార్యక్రమం 15, 16, 17 తేదీల్లో నిర్వహించడం జరుగుతుందన్నారు. రెండో విడత కార్యక్రమాన్ని ఈనెల 21వ తేదీ నుండి నిర్వహిస్తామని కమిషనర్ మారుతి రావు వివరించారు. శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న సిబ్బంది జనగణ న కార్యక్రమాన్ని నిర్వహించే విధానం గురించి సరైన అవగాహన కలిగి ఉండాలని ఆయన సూచించారు. జనగణన కార్యక్రమాన్ని డిజిటల్ విధానం ద్వారా నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు.

## పంగులూరులో డ్వాక్రా మహిళల ఆర్థికాభివృద్ధికి సర్వే



**అద్దంకి ఆర్.సి(పెన్ పవర్) ఏప్రిల్ 15**

మండలం, సచివాలయం-1లో ఏపీఎం కోటేశ్వరరావు ఆధ్వర్యంలో వీవోఏలు, మండల సమాఖ్య ఈసీ సభ్యులకు వార్షిక రుణ మరియు జీవనోపాధుల సర్వే (2026-27)పై మంగళవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాబోయే ఏడాదిలో గ్రూపు సభ్యులకు అవసరమైన రుణాలను గుర్తించి, వారి జీవనోపాధులను మెరుగుపరచడమే ఈ సర్వే ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ప్రతి గ్రామ సంఘం పరిధిలో కనీసం 15 మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేలా తయారీ, సేవల రంగాల్లో ప్రోత్సాహం అందిస్తామన్నారు. వ్యక్తిగత, గ్రూపు అవసరాల కోసం ఏ నెలలో ఎంత రుణం కావాలో సభ్యులు సర్వేలో నమోదు చేసుకోవాలని సూచించారు. ఏప్రిల్ 20 నుంచి 30వ తేదీలోపు ఈ సర్వే ప్రక్రియను పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీసీలు సాల్మన్, సురేష్, చంద్రశేఖర్, ఎల్సీ సీసీ భాస్కర్, అకౌంటెంట్ భాస్కరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాలలో ఆక్స్ ఫర్డ్ అద్భుత ఫలితాలు




**కందుకూరు పెన్ పవర్ ఏప్రిల్ 15:**

బుధవారం ప్రకటించిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో కందుకూరు ఆక్స్ఫర్డ్ అద్భుత ఫలితాలు సాధించినట్లు చైర్మన్ ఉన్నం భాస్కరరావు తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో నేహా 1000 మార్కులకు గాను 991 టౌన్ ఫస్ట్ సాధించినట్లు తెలిపారు.హర్షిత్ -990,ఖనిజ్ ఫాతిమాబి బైపీసీలో 990 టౌన్ ఫస్ట్ సాధించినట్లు తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాలలో 470కి 466 మార్కులు 8 మంది విద్యార్థులు సాధించినట్లు తెలిపారు. చెర్విక్ 466,అనుదీప్త-466 తేజస్విని-466,సాయి సంజన-466, షాజియా - 466 హర్షిణి - 466,తన్మయి - 466 దీక్షిత-466 మార్కులు సాధించినట్లు తెలిపారు.బైపీసీలో లక్ష్మీ సువర్ణ- 449 అక్షర - 449,హంషీరా- 448 సాధించినట్లు తెలిపారు. జూనియర్ ఇంటర్ లో 460 మార్కులు సాధించిన వారు (58) మంది అని తెలిపారు. సీనియర్ ఇంటర్ లో 980 పైన మార్కులు సాధించిన విదార్థులు (42)మందిఅని తెలిపారు.ఇంతటి అద్భుత ఫలితాలను సాధించిన విద్యార్థిని విద్యార్థులను ఉపాధ్యాయులను, ప్రిన్సిపాల్స్ ను తల్లిదండ్రులను విద్యా సంస్థల చైర్మన్ భాస్కరరావు, కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి. బాల భాస్కరరావు, బి.నరేంద్రబాబు లు అభినందించారు.


## మహిళా జీవనోపాధుల వార్షిక ప్రణాళికపై శిక్షణ




**అద్దంకి ఆర్.సి(పెన్ పవర్) ఏప్రిల్ 15**

బల్లికురవ మండలంలోని పేదరిక నిర్మూలన సంస్థ కార్యాలయంలో 2026-2027 సంవత్సరానికి సంబంధించి జీవనోపాధుల వార్షిక ప్రణాళిక తయారీపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని గ్రామ సంఘాల సహాయకులు, సామాజిక వనరుల వ్యక్తులు, మండల సమాఖ్య కార్యనిర్వాహక కమిటీ సభ్యులకు ఈ సందర్భంగా అవగాహన కల్పించారు. మొదటి రోజు మండల స్థాయిలో శిక్షణ పూర్తి చేయగా, తదుపరి క్లస్టర్ మరియు గ్రామ సంఘాల వారీగా సమావేశాలు నిర్వహించి ఈ ప్రణాళికను సిద్ధం చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు. ?ఈ పథకం కింద ప్రతి సామాజిక వనరుల వ్యక్తికి పది సంఘాలను కేటాయించారు. వీరు స్వయం సహాయక సంఘాల సమావేశాలు ఏర్పాటు చేసి, ప్రతి సభ్యురాలికి ఏ రకమైన జీవనోపాధి అవసరం, ఎంత మొత్తంలో పెట్టుబడి కావాలనే పూర్తి వివరాలను సేకరిస్తారు. సభ్యులకు అవసరమైన రుణాలను బ్యాంకులు, ఉన్నతి పథకం, సామాజిక పెట్టుబడి నిధి, స్త్రీనిధి, వారి పొదుపు మొత్తాల నుండి అందజేయడం జరుగుతుంది. ప్రతి గ్రామ సంఘంలో కనీసం సగం మంది సభ్యులు ఏదో ఒక జీవనోపాధిని పొందేలా చర్యలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా ప్రతి గ్రామంలోనూ 15 మంది చిన్న తరహా మహిళా వ్యాపారవేత్తలను తయారు చేయడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు కె. రమాదేవి, మండల ప్రాజెక్టు మేనేజర్ తూమాటి. రాజారావు, క్లస్టర్ కోఆర్డినేటర్లు పేరయ్య, ప్రమీల, డేవిడ్ పాల్గొన్నారు. బల్లికురవ గ్రామీణ బ్యాంక్ క్షేత్ర అధికారిణి సునీత గ్రేసీ, అకౌంటెంట్ నాగమల్లేశ్వరి, స్త్రీనిధి మేనేజర్ నాగశేంకర్, గ్రామ సంఘాల సహాయకులు మరియు సామాజిక వనరుల వ్యక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పొదిలిలో ఈనెల 18న ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం



**పొదిలి, పెన్ పవర్, ఏప్రిల్ 15**

పొదిలిలో ఈనెల 18న తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు హబీబుల్లా ఫౌండేషన్ చైర్మన్ కరిముల్లా బేగ్ చెప్పారు. పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం నాడు ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జోషి రాజేష్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారు ఉచిత వైద్య శిబిరంలో అవసరమైన చికిత్సలు పొందవచ్చని కరీముల్లా బేగ్ చెప్పారు. షుగర్, బిపి, ఎలర్జీ వంటి సమస్యలకు వైద్యులు ప్రత్యేకంగా చికిత్సలు అందించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని పొదిలి, పరిసరాల ప్రాంతాల ప్రజలు సద్వినియోగపరచుకోవాలని కరిముల్లా కోరారు.

## మత్స్యకార కుటుంబానికి ఆర్థిక సహాయం



**కందుకూరు పెన్ పవర్, ఏప్రిల్ 15**

పట్టణం లోని ముత్తరాశిపాలెం కు చెందిన మత్స్యకార సంఘం సభ్యుడు చింతరబోయిన రమేష్ అనారోగ్యం కారణాలతో మృతి చెందారు. మత్స్యకారుల సంఘం నాయకుడు కొంగల నాగరాజు సంఘంలోని సభ్యులతో కలిసి చింతరబోయిన రమేష్ పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. మత్స్యకార సంఘం తరపున మట్టి ఖర్చులకు పది వేలు రూపాయలు ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబానికి అందజేశారు. సౌమ్యుడు, మితభాషి అయిన రమేష్ చిన్న వయసులోనే మృతిచెందడం బాధాకమని సంఘం నాయకుడు కొంగల నాగరాజు విచారం వ్యక్తం చేశారు. ముత్తరాశి మత్స్యకారులు కందుకూరు పట్టణ ప్రాంతంలో ఎక్కడైనా నివాశం ఉంటూ అనుకోని పరిస్థితులలో మృతి చెందిన యెడల వారి కుటుంబాలకు కందుకూరు మత్స్యకారుల సంఘం తరుపున అండగా వుంటామని అన్నారు. మత్స్యకారుని మృతి విషయం తెలుసుకున్న టిడిపి పట్టణ మాజీ అధ్యక్షుడు పిడికిటి వెంకటేశ్వర్లు చింతరబోయిన రమేష్ కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో మత్స్యకార సంఘం నాయకులు మోసంగి కోటేశ్వరరావు, రుద్రబోయిన రాజు, బయ్యా నాంచారయ్య, కొండెబోయిన శ్రీనివాసులు, బాలిబోయిన తిరుమలరావు, గుబ్బరబోయిన రామరాజు. మోసంగి ప్రసాద్, బైనీడి చిన్నారావు, రాజు, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, సీహెచ్ శివకృష్ణ, సీహెచ్ వేణు, బైనీడి రమేష్, బాలిబోయి బాలాజీ, హరి, రాజు, వెంకట్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన కస్తూర్బా గాంధీ విద్యార్థినీలు

**సి ఎస్ పురం, పెన్ పవర్ ఏప్రిల్ 15**




మండల కేంద్రంలోని సి ఎస్ పురం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఇంటర్మీడియట్ ఫలితాల్లో విద్యార్థినీలు విశేష ప్రతిభ కనపరిచి సత్తా చాటారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ షేక్ రేష్మ విద్యార్థినీలను అభినందించారు. ప్రిన్సిపాల్ షేక్ రేష్మ మాట్లాడుతూ, మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ లో 17 మంది విద్యార్థినీలలో 16 మంది ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఇంటర్మీడియట్లో చదివిన 15 మంది విద్యార్థినీలు 100 శాతం ఉత్తీర్ణత సాధించారని, ద్వితీయ సంవత్సరం బైపీసీ గ్రూపులో పి. అమూల్య 1000 మార్కులకు గాను 884 మార్కులు సాధించి ప్రతిభ చాటగా, యం. ఖిసార్ 883 మార్కులతో మెరుగైన ఫలితాన్ని సాధించిందని, అలాగే మొదటి సంవత్సరం బైపీసీ గ్రూపులో వి. లక్ష్మి 455 మార్కులకు గాను 377 మార్కులు, యం. అలేఖ్య 376 మార్కులు సాధించి ప్రతిభ కనబర్చారు.విద్యార్థినీలు సాధించిన ఉత్తమ ఫలితాలకు కృషి చేసిన ప్రిన్సిపాల్ షేక్ రేష్మతో పాటు అధ్యాపక బృందాన్ని విద్యార్థినీల తల్లిదండ్రులు అభినందించారు.

## జెడ్ పి హై స్కూల్ నైట్ వాచ్మెన్ని విధులనుండి తొలగించండి

### డాక్టర్ షేక్ మహబూబ్ వలి

**తర్లుపాడు పెన్ పవర్ ఏప్రిల్ 15**



తర్లుపాడు మండలం తుమ్మలచెరువు గ్రామంలోని జడ్పీహెచ్ స్కూల్ నైట్ వాచ్మెన్ తన విధులకు దూరంగా ఉంటూ, సక్రమంగా విధులు నిర్వహించకుండా వేరే తన వ్యక్తిగత పనులకు వెళ్లడం వల్ల గతంలో కూడా ఇతనిపై అనేక సార్లు ప్రభుత్వ అధికారులకు ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్ మరియు సివిల్ పబ్లిక్ వెల్ఫేర్ సర్వీస్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ షేక్ మహబూబ్ వలి ఫిర్యాదు చేశారు. తుమ్మలచెరువు జడ్పీహెచ్ స్కూల్ నైట్ వాచ్మెన్ విధులకు వెళ్లకుండా వేరే పనుల్లో నిమగ్నం అవడం వల్ల గ్రామ ప్రజలు విద్యా కమిటీ సభ్యులు తన దుస్తులు తీసుకురాగా తుమ్మలచెరువు జడ్పీహెచ్ స్కూల్ ప్రధానోపాధ్యాయుల వారికి వినతి పత్రాన్ని వినతిపత్రం అందించడం జరిగింది అన్నారు. ఈ విషయంపై తర్లుపాడు మండల విద్యాశాఖ అధికారులకు, మార్కాపురం జిల్లా స్థాయి విద్యా అధికారుల దృష్టికి తీసుకువెళ్లగా వారు నైట్ వాచ్మెన్ పై తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. డాక్టర్ షేక్ మహబూబ్ వలి మాట్లాడుతూ తుమ్మల చెరువు జడ్పీహెచ్ స్కూల్ కి సంబంధించి 20 నుంచి 30 లక్షల స్కూల్ సంపద ఉందని అలాగే విలువైనటువంటి విద్యార్థుల రికార్డులు ఉండటం వల్ల తన విధులు సక్రమంగా నిర్వహించనందున తన విధులకు దూరంగా ఉంటున్న నైట్ వాచ్మెన్ ని తొలగించి వేరే నైట్ వాచ్మెన్ ని నియమించాల్సిందిగా కోరారు. దీనికి సంబంధించి సరైనటువంటి ఆధారాలు విద్యా కమిటీ కి సంబంధించినటువంటి వ్యక్తుల సంతకాలు, గ్రామస్తుల సంతకాలు ఆ డాక్యుమెంట్లతో జతపరచి ఇచ్చామన్నారు.

# పామూరు ఖ్యాతిని రాష్ట్ర స్థాయిలో నిలిపిన అక్షర విద్యార్థులు

## స్టేట్ ర్యాంకుతో ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన అక్షర జూనియర్ కళాశాల


### కళాశాల యాజమాన్యానికి అభినందనల వెల్లువ -అక్షర విద్యార్థుల ప్రభంజనం


992/1000
SR MPC
Nallabothula Naga Pranavi
State rank.


990/1000
SR MPC
Pathala Nagamani
State Rank.


466/470
JR MPC
Gosu Naga Pranavi.


465/470
Jr MPC
Yanumala Usha


464/470
Jr MPC
Ungarala Ram Charan


448/455
Jr Bpc
Yarraguntla Keerthika.


464/500
Jr cec
Munagara Jarshan

**పామూరు, పెన్ పవర్, ఏప్రిల్ 1**

బుధవారం విడుదలైన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షా ఫలితాల్లో పామూరులోని అక్షర జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఎంపీసీ గ్రూపులో స్టేట్ ర్యాంకులు సాధించి పామూరు పేరును రాష్ట్ర స్థాయిలో నిలిపారు. ఎంపీసీ విభాగంలో కళాశాల విద్యార్థిని స్టేట్ సెకండ్ ర్యాంక్ సాధించిన నల్లబోతుల నాగ ప్రణవి 992/1000 మార్కులతో మరియు పాతాల. నాగమణి 990/1000 మార్కులతో స్టేట్ ర్యాంకులు సాధించారు. ప్రకాశం, మార్కాపురం జిల్లా సెకండ్ ర్యాంక్ సాధించిన ప్రథమ సంవత్సరం ఎంపీసీ జి. నాగ పావని 466/470 , యానుమల ఉష 465/470, ఉంగరాల రామ్ చరణ్ 464/470, బైపిసి యార్రగుంట్ల కీర్తిక 448/455, సీఈసీ మునగర జర్షన్ 464/500 , విద్యార్థులు 992 మార్కులు సాధించి సత్తా చాటారు. కళాశాల మొత్తం 98 ఉత్తీర్ణత సాధించడం విశేషం. ఈ సందర్భంగా కదిరి రంగారావు మాట్లాడుతూ "నాణ్యమైన విద్య, క్రమశిక్షణ, అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం, విద్యార్థుల కృషి, తల్లిదండ్రుల సహకారంతోనే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయి. గ్రామీణ ప్రాంత విద్యార్థులు కూడా కార్పొరేట్ కళాశాలలకు ధీటుగా రాణించగలరని మా విద్యార్థులు నిరూపించారని ఆయన అన్నారు. అక్షర కళాశాల విద్యార్థులు స్టేట్ ర్యాంకులు సాధించడంపై స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తూ యాజమాన్యాన్ని, విద్యార్థులను, తల్లిదండ్రులను అభినందించారు. కళాశాలకు విచ్చేసి విద్యార్థులకు మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.

# తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులుగా నూకసాని బాలాజీ



**దొనకొండ ఏప్రిల్ 15 పెన్ పవర్**

తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు నూతనంగా జాతీయ రాష్ట్ర కమిటీలను నియమించడం జరిగింది, అందులో భాగంగా ప్రకాశం జిల్లా తెలుగుదేశం ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు గా పనిచేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ డా నూకసాని బాలాజీని తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులుగా నియమించడం జరిగింది. దొనకొండ మండలం తెలుగుదేశం పార్టీ యువ నాయకులు రాజ్యలక్ష్మి ఏజెన్సీస్ బిఎంఆర్ పెట్రోలియం అధినేత బొరిగర్ల వెంకటేష్ యాదవ్ ఒంగోలులోని నూకసాని బాలాజీ క్యాంపు కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# ఇంటర్ ఫలితాల్లో కెవివిఎన్ఎల్ ప్లస్ కళాశాల విద్యార్థులు ప్రతిభ





**సి ఎస్ పురం, పెన్ పవర్ ఏప్రిల్ 15**

మండల పరిధిలోగల శీలంవారిపల్లి గ్రామంలోని కదిరి వెంకట నరసయ్య లక్ష్మమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ టు కళాశాల విద్యార్థులు అత్యున్నత ప్రతిభ కనబరిచారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో నారు వెంకటేశ్వర్లు 1000 మార్కులకు గాను 969 మార్కులు సాధించి మండలములో ప్రథమ స్థానంలో నిలిచారు. సీనియర్ ఇంటర్ బైపీసీ విభాగంలో దూదేకుల జాను 1000 మార్కులకు గాను 929 మార్కులు సాధించి మండలంలో బైపీసీ విభాగంలో ప్రథమ స్థానం సాధించారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో భవనాసి సహస్ర లక్ష్మి 470 మార్కులకు గాను 456 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానంలో నిలిచారు. అదే విధంగా బైపిసి విభాగంలో నంది పోగు త్రివేణి 455 మార్కులకు గాను 429 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానంలో నిలిచారు. సీనియర్ ఇంటర్ విభాగంలో 26 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 23 మంది ఉత్తీర్ణులై 88.5 ఉత్తీర్ణత శాతం సాధించారు. అదేవిధంగా జూనియర్ ఇంటర్ విభాగంలో 55 మంది పరీక్ష కు హాజరు కాగా 26 మంది ఉత్తీర్ణులై 47.3 % ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా అత్యున్నత మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోడా ప్రసాదు మరియు అధ్యాపక బృందము అభినందించారు.

# టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా కంచర్ల

### -కంచర్లకు శుభాకాంక్షల వెల్లువ



**కందుకూరు పెన్ పవర్ ఏప్రిల్ 15**

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శిగా ప్రభుత్వ విప్,కుప్పం అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ను నియమిస్తూ తెలుగుదేశం పార్టీ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. కందుకూరుకు చెందిన కంచర్ల శ్రీకాంత్ కు రాష్ట్రస్థాయి పదవి రావడంతో అనేకమంది శుభాకాంక్షలు తెలియజేశారు. నాపై నమ్మకంతో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా స్థానం కల్పించడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యువనేత నారా లోకేష్ కు కంచర్ల శ్రీకాంత్ ధన్యవాదాలు తెలిపారు.

# ఎ సి ఎల్ పి వార్షిక ప్రణాళిక పై శిక్షణ



**సి ఎస్ పురం, పెన్ పవర్ ఏప్రిల్ 15**

మండల కేంద్రంలోని సి ఎస్ పురం మహిళా సమాఖ్య కార్యాలయంలో ఎసిఎల్పి వార్షిక రుణ జీవనోపాధుల 2026--27 ఆర్థిక సంవత్సర ప్రణాళికకు సంబంధించి బుధవారం విఓఏలు, సీఆర్పీలు, ఈనారీలకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సి ఎస్ పురం కెనరా బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ పంకజ్, స్త్రీ నిధి మేనేజర్ ధరణి పాల్గొన్నారు. శిక్షణలో భాగంగా అధికారులు మాట్లాడుతూ, ఈ ఆర్థిక సంవత్సరానికి అవసరమైన లబ్ధిదారులకు రుణాలు అందించేందుకు ఏప్రిల్ 16 నుండి సర్వే ప్రారంభించాలని సూచించారు. మహిళా సమాఖ్య గ్రూపుల్లో మరణించిన వారు, గ్రూపు నుండి తప్పుకున్న సభ్యులను ఇనాక్టివ్ చేసి, గ్రూపు తీర్మానాల ద్వారా కొత్త సభ్యులకు అవకాశం కల్పించాలని తెలిపారు. గ్రామ స్థాయిలో గ్రూపు సమావేశాలు నిర్వహించి రుణ జీవనోపాధులపై అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే ఏప్రిల్ 16 నుండి 30 వరకు బయోమెట్రిక్ ప్రక్రియ నిర్వహించ బడుతుందని, సభ్యులకు ముందు గానే తెలియజేయాలని పేర్కొన్నారు. స్త్రీనిధి, ఉన్నతి, సిఐఎఫ్ మరియు బ్యాంకు రుణాలపై అవగాహన కల్పించారు .ప్రతి వివోల పరిధిలో కొత్తగా 10, పాతగా 5 జీవనోపాధులు ఉండే విధంగా మైక్రో క్రెడిట్ ప్లాన్ రూపొందించాలని అధికారలు సూచించారు. ఈ శిక్షణ ద్వారా గ్రామస్థాయిలో రుణ జీవనోపాధుల అమలు సమర్థవంతంగా నిర్వహించాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బండారు సుబ్బమ్మ, సిసి లు ఐ మస్తాన్, టి కాశయ్య, యం వి నారాయణమ్మ, అకౌంటెంట్ సువార్తమ్మ, కెనరా బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ పంకజ్, స్త్రీ నిధి మేనేజర్ ధరణి, వివోఏలు, సీఆర్పీలు, ఈనారీలు పాల్గొన్నారు.




# పోలీస్ స్టేషన్ సందర్శించిన సర్కిల్ స్పెక్టర్ వినోద్ కుమార్

**సి ఎస్ పురం , పెన్ పవర్ ఏప్రిల్ 15**

పామూరు నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన డి వినోద్ కుమార్ బుధవారం మొదటిసారిగా సి ఎస్ పురం పోలీస్ స్టేషన్ ని సందర్శించారు ఈ సందర్భంగా ఆయన స్టేషన్ పరిసర ప్రాంతాల్ని పోలీసు నివాస గృహాలను పరిశీలించారు ఈ సందర్భంగా సిఐ డి వినోద్ కుమార్ మాట్లాడుతూ పామూరు సర్కిల్ పరిధిలోని సిఎస్పురం వెలిగండ్ల పామూరు మండలాల్లో చట్ట విరుద్ధమైన కార్యక్రమాలు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు అదేవిధంగా పేకాట ఆడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.



# జనగణన ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి -ఎంపీడీవో వి ప్రతాపరెడ్డి

**సి ఎస్ పురం, పెన్ పవర్ ఏప్రిల్ 15**

మండలంలో జనగణన ప్రక్రియను సమర్థవంతంగా పారదర్శకంగా నిర్వహించేందుకు శిక్షణ కార్యక్రమం ఎంతో కీలకమని పూర్తిస్థాయిలో పారదర్శకంగా నిర్వహించాలని ఎంపీడీవో వి ప్రతాపరెడ్డి అన్నారు మండల కేంద్రంలోని సి ఎస్ పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం జనగణన 2027కు సంబంధించి రెండవ బ్యాచ్ శిక్షణా తరగతులు ప్రారంభించారు ఇళ్ల జాబితా గణన (హౌస్ లిస్టింగ్) పై ఫీల్డ్ ట్రైనర్స్ లక్ష్మీపోగు అంతోని, గువ్వల రామకృష్ణ విపులంగా అవగాహన కల్పించారు. గణన ప్రక్రియలో పాటించాల్సిన విధానాలు, వివరాల నమోదు పద్ధతులు, ఫీల్డ్లో ఎదురయ్యే సమస్యలు మరియు వాటి పరిష్కార మార్గాలపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వి ప్రతాపరెడ్డి మాట్లాడుతూ ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు మూడు రోజులపాటు క్రమశిక్షణతో శిక్షణ పొందుతూ ప్రతి అంశాన్ని స్పష్టంగా అవగాహన చేసుకోవాలని సూచించారు. ఫీల్డ్ స్థాయిలో జనగణన ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పారదర్శకంగా నిర్వహించాలన్నారు జన గణన దేశ అభివృద్ధికి ముఖ్యమైన ప్రాథమిక సమాచార సేకరణ ప్రక్రియ కనుక



ప్రతి అంశాన్ని కచ్చితంగా నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమం ఏప్రిల్ 16 నుంచి 30 వరకు ప్రత్యేక పోర్టల్ యాప్ ద్వారా నిర్వహించబడుతుందని తెలిపారు. జనగణన నిర్వహణలో అనుసరించాల్సిన విధానాలు, డేటా సేకరణ పద్ధతులు, సాంకేతిక అంశాలపై అవగాహన కల్పిస్తారని అన్నారు ప్రతి ఒక్కరూ స్వీయ గణన



ప్రక్రియలో భాగంగా తమ ఇళ్ల వివరాలను గవర్నమెంట్ యాప్ నమోదు చేసుకోవాలని, ప్రజల సహకారంతో ఘనంగా ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని సూచించారు శిక్షణ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో బ్రహ్మానంద రెడ్డి, ఏపీఎం లక్ష్మీనారాయణ, సచివాలయ సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా లోకేశ్ నియామకం పై ఎమ్మెల్యే ముత్తుముల హర్షం

**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 15**



తెలుగుదేశం పార్టీ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్గా నారా. లోకేష్ నియామకం పట్ల గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన నారా. లోకేశ్ కు తన హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. జాతీయ కార్యనిర్వహక అధ్యక్షుడుగా లోకేశ్ నియామకం కావడం ఆయన సమర్థవంతమైన నాయకత్వానికి దక్కిన గొప్ప గుర్తింపని అశోక్ రెడ్డి పేర్కొన్నారు. లోకేష్ నాయకత్వంలో పని చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా యువత ప్రస్తుతం మరింత ఉత్సాహం చూపిస్తున్నారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. గతంలో ఆయనపై విమర్శలు చేసిన వారికి యువగళం పాదయాత్ర ద్వారా లోకేశ్ గట్టి సమాధానం ఇచ్చారని గుర్తు చేశారు. ఇప్పటికే విద్య, ఐటీ శాఖ మంత్రిగా రాష్ట్రానికి అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు తీసుకురావడంలో లోకేష్ కీలక పాత్ర పోషించారని కొనియాడారు. ?అభివృద్ధి చెందిన ఇతర రాష్ట్రాలకు పోటీగా ఆంధ్రప్రదేశ్కు భారీగా పెట్టుబడులు తీసుకురావడంలో ఆయన కృషి ఎంతో ఉందని అభిప్రాయపడ్డారు. తాజాగా ప్రకటించిన కొత్త కమిటీల ద్వారా పార్టీ క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం అవుతుందని ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు అభినందనలు

### మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు

**మార్కాపురం పెన్ పవర్ ఏప్రిల్ 15**



విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాలలో సత్ఫలితాలు సాధించిన విద్యార్థులు మంచి ప్రణాళికతో భవిష్యత్ లో ఉన్నత స్థాయికి చేరాలని గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే మార్కాపురం నియోజకవర్గ వైయస్సార్ సిపి ఇన్చార్జ్ అన్నా రాంబాబు ఆకాంక్షించారు. స్వల్ప తేడాతో అనుకున్న స్థాయిలో ప్రతిభ కనబర్చలేకపోయిన విద్యార్థులు నిరాశ చెందాల్సిన అవసరం లేదన్నారు. ప్రతిభకు మార్కులే కొలమానం కాదని కాబట్టి, మనోధైర్యంతో ఉంటూ మరలా ప్రయత్నం చేయాలని సూచించారు. మార్కుల వేటలో పడి, ఈ పోటీ ప్రపంచంలో పిల్లలను మానసిక ఒత్తిడి చేయకుండ విద్యార్థుల తల్లిదండ్రులు సైతం మార్కుల విషయంలో పిల్లలకు అండగా ఉండళన్నారు. వారిలో ఆత్మ విశ్వాసాన్ని నింపాలని పేర్కొన్నారు.

## ఇంటర్ ఫలితాలలో నక్షత్ర విజయభేరి



**కందుకూరు పెన్ పవర్ ఏప్రిల్ 15:**

బుధవారం ప్రకటించిన ఇంటర్మీడియట్ పబ్లిక్ ఎగ్జామినేషన్స్ 2026 ఫలితాలలో మరోసారి తన ప్రతిభను విద్యార్థులు ఘనంగా చాటారని నక్షత్ర కళాశాల డైరెక్టర్ శ్రీనివాసులు తెలిపారు. సాధారణ విద్యార్థులతో అసాధారణ మార్కులు సాధిస్తూ, రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ మార్కులు మరియు 100 శాతం పాస్ ఉత్తీర్ణత సాధించిన మన నక్షత్ర ఐఐటీ జేఈఈ అకాడమీ విద్యార్థులు మరో గొప్ప విజయాన్ని సొంతం చేసుకున్నారు అని అన్నారు. టాప్ స్కోర్స్ సాధించిన విద్యార్థులు ఎన్. హరిణి 464, ఎం. పవన్ కుమార్ రెడ్డి 464,వెంకట సాయి బాల విఘ్నేష్ 464 మార్కులు సాధించినట్లు తెలిపారు. జూనియర్ ఇంటర్ విభాగం (470కి గాను)460కి పైగా మార్కులు సాధించిన విద్యార్థులు -- 14 మంది, 450కి పైగా మార్కులు సాధించిన విద్యార్థులు -- 41 మంది, 400కి పైగా మార్కులు సాధించిన విద్యార్థులు -- 96 మం అని తెలిపారు. సీనియర్ ఇంటర్లో ఎం. శ్రీ దర్మిత 990,ప్రణతి 990, భావిత చౌదరి 990 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో జరిగిన అభినందన కార్యక్రమంలో డైరెక్టర్ పి. శ్రీనివాసులు మాట్లాడుతూ, రాష్ట్ర స్థాయిలో నక్షత్ర ఐఐటీ జేఈఈ అకాడమీకి గుర్తింపు తీసుకురావడంలో కీలక పాత్ర పోషించిన మా విద్యార్థులకు, వారి తల్లిదండ్రులు మరియు శ్రేయోభిలాషులకు, అలాగే ఈ ఫలితాలు సాధించడానికి కృషి చేసిన అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బందికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నక్షత్ర ఐఐటీ జేఈఈ అకాడమీ డైరెక్టర్ పి. శ్రీనివాసులు , అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## టిడిపి జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమితులైన


# నారా లోకేష్‌కు అభినందనలు తెలిపిన షేక్ హసీనా

**కొమరోలు పెన్ పవర్ ఏప్రిల్ 15**

తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమితులైన రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కు గిద్దలూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు షేక్ హసీనా అభినందనలు తెలిపారు. ఆ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నాయకత్వం అంటే కేవలం పదవి పొందడం కాదని, లక్షలాది మంది కార్యకర్తల బాధ్యత అని నారా లోకేష్ సార్వత్రిక ఎన్నికల ముందు చేపట్టిన యువకులం పాదయాత్రలో నిరూపించి పార్టీకి నూతన చైతన్యాన్ని నింపారని ఆమె తెలిపారు .తన పాదయాత్రతో పార్టీ భవిష్యత్తును తన బుజస్కందాలపై మోస్తూ నిత్య శ్రామికునిగా ,రాబోయే తరాలకు ఆశాకిరణంగా, కార్యకర్తల భవిష్యత్తు కోసం అనుక్షణం తపించే నాయకునిగా నారా లోకేష్ మంచి గుర్తింపు పొందారని ఆమె పేర్కొన్నారు. నారా లోకేష్ లాంటి యువ నాయకులు తెలుగుదేశం పార్టీకి, రాష్ట్ర అభివృద్ధికి ,ప్రజా సంక్షేమానికి ఎంతో అవసరమని ,నారా లోకేష్ ను ఆదర్శంగా తీసుకుని తెలుగుదేశం పార్టీలోని యువ నాయకులు పార్టీ అభివృద్ధికి అంకిత భావంతో ,చిత్తశుద్ధితో కృషి చేస్తూ పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆమె కోరారు. తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమితులైన నారా లోకేష్ రాష్ట్రంలో పసుపు సైన్యానికి దిక్సూచిగా నిలిచారంటూ షేక్ హసీనా నారా లోకేష్ కు హృదయపూర్వక అభినందనలు తెలిపారు .నారా లోకేష్ నాయకత్వంలో తెలుగు నేలపై పసుపు జెండా మరింత సగర్వంగా పది కాలాలపాటు రెపరెపలాడుతూ ఉంటుందని ఆమె పేర్కొన్నారు. నారా లోకేష్ తమ తండ్రి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అడుగుజాడల్లో నిలుస్తూ,




తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు ,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాల సాధనకు కృషి చేస్తూ భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అలంకరించి దేశంలోనే ఆంధ్ర రాష్ట్రానికి మంచి పేరు ప్రఖ్యాతులు, గుర్తింపు సాధించి పెట్టాలని ఆమె ఆకాంక్షించారు. చిత్తశుద్ధి, అంకితభావం ,నీతి నిజాయితీ, నిష్కలంక




హృదయంతో ప్రజాసేవకే అంకితమైన నారా లోకేష్ లాంటి యువ నాయకులు తెలుగుదేశం పార్టీకి లభించటం అభినందనీయమని హర్షనీయమని ఆమె పేర్కొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

### సిపిఎం మండల కార్యదర్శి చిరుపల్లి అంజయ్య



**దొనకొండ ఏప్రిల్ 15 పెన్ పవర్**

దొనకొండ లోని వి.వి.పురం గ్రామం మాల పల్లెలో భారత రత్న, బాబా సాహెబ్ అంబేద్కర్ గారి 135వ జయంతిని పురస్కరించుకొని నివాళులర్పిస్తూ వివిపురం గ్రామ అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో స్మరణ సభను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సభకు ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ దొనకొండ మండల కార్యదర్శి చిరుపల్లి,అంజయ్య , వివి పుర పురం గ్రామ చర్చి పాస్టర్ యం. మధు బాబు ని ముఖ్య అతిథులుగా వ్యక్తల్ ఆహ్వానించడం జరిగింది. అంబేద్కర్ బొమ్మ కు దమ్ము శ్రీను, డోల చెన్నయ్య, మేడికొండ జాన్ బాబు, కొండ పెద్ద ముసలయ్య అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేయడం జరిగింది. చిరుపల్లి అంజయ్య మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు ప్రతి ఒక్కరు కొనసాగించాలని, అంబేద్కర్ రాజ్యాంగం కల్పించినటువంటి హక్కులను అందరూ తెలుసుకొని ఉపయోగించుకోవాలని, ప్రభుత్వం దళితులకు, అణగారిన వర్గాలకు, పేదలకు కల్పించేటువంటి అనేకమైన సదుపాయాలను ఉపయోగించుకొని అభివృద్ధి చెందాలని. ప్రతి ఒక్కరు చదువుకొని జ్ఞానవంతులు కావాలని అప్పుడే ఈ దేశంలో పేదరిక నిర్మూలన జరుగుతుంది. అంబేద్కర్ గారు ఎన్నో అవమానాల పడి, కష్టపడి చదువుకొని, బరోడా మహారాజు కాల్షిప్ తో లండన్ వెళ్లి ఉన్నత విద్యలు చదువుకొని , ఈ ప్రపంచంలో 33 డిగ్రీలు తీసుకున్న ఒకే ఒక జ్ఞాని భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్. ఈ దేశంలో అంబేద్కర్ గారు ప్రతి కులానికి, భారతదేశంలో ఉన్నటువంటి పౌరులందరికీ నాయకుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్. ఆయన త్యాగాలు చిరాస్మయం. అంబేద్కర్ ఆశయాలు ఈ దేశంలో ప్రతి పౌరుడు కొనసాగించాలి. వివిపురం పాస్టర్ ఎం మధు గారు మాట్లాడుతూ ప్రతి దళిత బిడ్డ ప్రభుత్వం కల్పించేటువంటి సౌకర్యాలైన హాస్టల్స్ గురుకుల పాఠశాలలో తదితర విద్యా వ్యవస్థను ఉపయోగించుకో నీ అభివృద్ధి చెందాలని, జీవితాలలో మార్పు రావాలంటే చదువు ఒకటే ముఖ్యమని అంబేద్కర్ ఆశయాన్ని కొనసాగించాలని చెప్పారు. వివిపురం గ్రామస్తులకు అంబేద్కర్ యూత్ విందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దొనకొండ వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి కుందుర్తి చిన్న నరసింహులు, కారిక సంఘం నాయకుడు కురవాడి రామయ్య, జొన్నలగడ్డ వీర్రాజు రాయన కుమారు, కొండా ముసలయ్య, దాసరి ఆనంద్, కోలా చిన్న, పులిపాటి కృపారావు, కొమ్మ తోటి దుర్గయ్య, జొల్లగడ్డ చినరాజు, మరియు ఈవీ పురం గ్రామస్తులు, అంబేద్కర్ యూత్ పాల్గొనడం జరిగింది.

## ఇంటర్ ఫలితాలలో శ్రీ గాయత్రి విజయభేరి



**కందుకూరు పెన్ పవర్, ఏప్రిల్ 15**

బుధవారంప్రకటించిన ఇంటర్మీడియట్ మొదటి రెండవ సంవత్సర పరీక్షా ఫలితాలలో శ్రీ గాయత్రి, విద్యా పరిషత్ జూనియర్ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించినట్లు చైర్మన్ సిహెచ్ రామకృష్ణారావు తెలిపారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగము నందు 470 కి 466 మార్కులతో టౌన్ ఫస్ట్ సాధించిన మా విద్యార్థిని పాతూరి శ్రీ లాస్య అని తెలిపారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగము నందు 470 కి 464 మార్కులు సాధించిన మా విద్యార్థులు పోలిశెట్టి వెంకట సాయి లక్ష్మీ జ్యోత్స్నప్రియ బొల్లా దీపిక అని తెలిపారు. 463 మార్కులు సాధించిన విద్యార్థులు షేక్ ఫర్హానా దర్శనం విక్టర్ చార్లెస్ అని తెలిపారు. జూనియర్ బైపీసీ విభాగము నందు 455 మార్కులకు గాను 452 మార్కులతో స్టేట్ సెకండ్ టౌన్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన మా విద్యార్థిని షేక్ తహూర నసీం అని తెలిపారు. చెన్నం శెట్టి హరిణి 451, జూనియర్ సీఈసీ విభాగము నందు 500 మార్కులకి 456 మార్కులతో కాలేజీ ఫస్ట్ సాధించిన మా విద్యార్థి పాలకుర్తి పావని అని తెలిపారు. సీనియర్ ఎంపీసీ విభాగమునందు 1000 మార్కులకి 990 మార్కులతో కాలేజీ ఫస్ట్ సాగించిన మా విద్యార్థి పఠాన్ రుహీన సుల్తానా అని తెలిపారు. పై అద్భుత ఫలితాలు సాధించిన విద్యార్థులకు శ్రీ గాయత్రీ విద్యాసంస్థల చైర్మన్ సిహెచ్.రామకృష్ణారావు , డైరెక్టర్ సిహెచ్.భరద్వాజ్, శ్రీ గాయత్రీ విద్యా పరిషత్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎస్వి. ఉషా చంద్రిక , శ్రీ గాయత్రి ఐఐటి అండ్ మెడికల్ అకాడమీ డీన్ వెంకటేశ్వర్లు, శ్రీ గాయత్రి విద్యా పరిషత్ జూనియర్ కళాశాల డీన్ పాతూరి వెంకటేశ్వర్లు, శ్రీ గాయత్రి విద్యా పరిషత్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పోలిశెట్టి గీతా శ్రీనివాసరావు విద్యార్థిని,విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి అభినందనలు తెలియజేశారు.

# పట్టు సాగుపై రైతుల ఆసక్తి చూపాలి

### జిల్లా కలెక్టర్ విజయ సునీత



**మార్కాపురం పెన్ పవర్ ఏప్రిల్ 15**

రైతులు సాధారణ పంటలతో పాటు ఆదాయాన్నిచ్చే పట్టు సాగు పై ఆసక్తిని పెంచుకొని ఆ దిశగా ముందడుగు వేయాలని జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత అన్నారు. బుధవారం మార్కాపురం లోని పట్టు పరిశ్రమ కార్యాలయంలో బై వోల్టిన్ పట్టు పరిశ్రమ సాగుపై రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ పంట సాగుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక సబ్సిడీ ఇస్తున్నాయని దాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎస్సీ ఎస్టీలకు 90 శాతం, ఇతర రైతులకు 50 శాతం రాయితీ కల్పిస్తున్న విషయాన్ని వివరించారు. ప్రస్తుతం జిల్లాలో 480 మంది రైతులు 1200 ఎకరాల్లో ఈ పట్టు పంటలు సాగు చేస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో మల్బరీ సాగు గురించి రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. రైతులు సైతం ఇతర ప్రాంతాల్లో సాగు చేస్తున్న పద్ధతులు తెలుసుకొని ఆ దిశగా ఈ పంట సాగుకు సన్నద్ధం



అవ్వాలన్నారు. సాధారణ పంటల కంటే ఈ పంటలో ఎక్కువ ఆదాయం వస్తుందని తెలిపారు. అధికారుల ద్వారా సందేహాలను నివృత్తి చేసుకొని ప్రభుత్వం అందించే సబ్సిడీలను సద్వినియోగం చేసుకొని రాణించాలన్నారు. ఎక్కువమంది రైతులను ఈ పంట సాగులోకి తీసుకువచ్చేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. అనంతరం సబ్సిడీపై వచ్చిన వివిధ రకాల యంత్ర పరికరాలను రైతులకు జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పట్టు పరిశ్రమ శాఖ అధికారి పి. సుజయ్ కుమార్, అడిషనల్ డైరెక్టర్ అరుణకుమారి, సైంటిస్ట్ ఇబ్రహీం భాష, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# 2027 జనగణ న కార్యక్రమాన్ని గ్రామీణ ప్రజలు విజయవంతం చేయండి -తాసిల్దార్ చిరంజీవి

**మార్కాపురం టౌన్ పెన్ పవర్ ఏప్రిల్ 15**

2027 జనగణన మార్కాపురం రూరల్ ప్రాంతంలో గురువారం నుండి మే 30 వరకు జరుగుతుందని మార్కాపురం తాసిల్దార్ చిరంజీవి తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ విజయ సునీత ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. ఇప్పటికే సెల్ఫ్ మేనేజ్మెంట్ ద్వారా ఇచ్చిన యాప్ యొక్క వివరాల ద్వారా ఇంటి యజమాని తమ సభ్యుల వివరాలను నమోదు చేసుకునే విధంగా ఏర్పాటు చేయడం జరిగిందని, తద్వారా మా యొక్క ప్రతినిధి రాకముందే వారి వారి వివరాలను నమోదు చేసుకొని కుటుంబానికి కేటాయించిన నెంబర్ను వారికి తెలియజేస్తే త్వరగా ఈ ప్రక్రియ పూర్తి అవుతుందని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎంతో జాగ్రత్తగా ఈ యొక్క వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని అందులో సందేహించవలసిన అవసరం లేదని ప్రతి ఒక్కరు జన గణన 2027 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తాసిల్దార్ చిరంజీవి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చిన్న బాల చెన్నయ్య పాల్గొన్నారు.



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com